కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 15 అక్టోబర్ 2025 | 16 పేజీలు



# ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్

20వేల లంచం తీసుకుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత

2లో



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో చిత్ర.. విచిత్రాలు

# నాడు తప్పు నేడు ఒప్పు



కంట్రోలర్‌కు కనీస వసతులు కరువు

బైక్‌పై శాతవాహన కంట్రోలర్

వివరాలు 2లో

చిత్రాలు.. విచిత్రాలకు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ అడ్డాగా నిలుస్తోంది. సాధారణంగా అధికారులు మారితే, గతంలో జరిగిన తప్పులు, పొరపాట్లు జరగకుండా కొత్త అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపించడం సర్వసాధారణం. కానీ అందుకు భిన్నంగా శాతవాహన యూనివర్సిటీలో పాత పగలు, కక్షలు, ప్రతీకారాలకు వేదికగా నిలుస్తోందనీ ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇప్పుడు అవన్నీ ఎందుకు అంటారా,సరిగ్గా అక్కడికే వస్తున్నాం.. యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి(కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్) వాహనాన్ని అడ్జంక్ట్ ప్రొఫెసర్స్ కి(ప్రభుత్వ ఉద్యోగం పదవీ విరమణ పొందిన ఆచార్యులు) కేటాయించడం కొత్త వివాదానికి తెరలేపింది.. యూనివర్సిటీలో జరుగుతున్న విభిన్న సంగతులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

మావోయిస్టు అగ్రనేత మల్లోజులతో పాటు మరో 60మంది నక్సల్స్

# లొంగుపాటు..?

ఎస్‌జెడ్‌సి సభ్యులు, డివిజన్ కమిటీ నాయకులు..
ఎనిమిది ఎకె 47, ఇతర ఆయుధాలు అప్పగింత..

2లో



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశంలోని అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందని బయటి శత్రుదేశాల సమస్యకంటే దేశంలో ఉన్న మావోయిస్టు పార్టీపై ప్రత్యేకమైన దృష్టి సారించి, గత రెండు సంవత్సరాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ప్రత్యేక భద్రత బలగాలను ఏర్పాటు చేసి, వ్యూహాత్మకమైన రీతిలో చేపట్టిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమం ప్రభుత్వం ఆశించిన రీతిలో ఫలితాలను ఇస్తునే వస్తుంది.



క్షేత్రస్థాయిలో

2లో

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త : క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు, మంత్రి శాసన సభ్యులు హాజరయ్యారు.

# చిగురుమామిడి ఎంపీడీఓ సస్పెండ్

ఎంపీవో డిప్యూటేషన్ అధికార పార్టీ నేతలు వర్గాన్ని పెంచి పోషిస్తున్న వైనం.. మండల పరిషత్‌లో కొనసాగుతున్న గందరగోళం.. 2లో



# నాడు తప్పు...నేడు ఒప్పు

మొదటిపేజీ తరువాయి

**బైక్ పై పరీక్షల నియంత్రణ అధికారి:**

యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి గత కొద్దిరోజులుగా తనకు యూనివర్సిటీ కేటాయించిన వాహనంలో కాకుండా తన స్వంత ద్విచక్ర వాహనంలో ప్రయాణం చేస్తుండటం విమర్శలకు తావిస్తుంది..గత కొద్ది రోజులుగా హైదరాబాద్,హుస్నాబాద్ ఇంజినీరింగ్ కాలేజీ, యూనివర్సిటీ గెస్ట్ హౌజ్ వైపు కంట్రోలర్ వాహనం చక్కర్లు కొడుతుంది.. అందులో రిటైర్డ్ ప్రొఫెసర్స్(అడ్జంక్ట్ ప్రొఫెసర్స్)ప్రయాణిస్తుండటం గమనార్హం. ముఖ్యమైన ఎమర్జెన్సీ విభాగానికి కేటాయించిన పరీక్షల నియంత్రణ అధికారిది వాహనం లో ఇతర అవసరాలకోసం అడ్జంక్ట్ప్రొఫెసర్స్ ప్రయాణించడం సరికొత్త చర్చకి దారితీస్తుంది.. ఈ వాహనాన్ని పరీక్షల విభాగం అధికారులు లక్షల మంది విద్యార్థుల కన్ఫిడెన్షియల్ పనుల నిమిత్తం ఉపయోగించాల్సి ఉంటుంది. యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు నిర్వహించే సమయంలో తనిఖీలు చేపట్టేందుకు,ఆ విభాగానికి చెందిన ఇతర పనుల నిమిత్తం ఆ వాహనాన్ని కంట్రోలర్ ఉపయోగించాల్సి ఉంటుంది.. రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలో పరీక్షల నియంత్రణ విభాగానికి కేటాయించిన వాహనాలు ఆ పనుల నిమిత్తం ఉపయోగిస్తుండగా, శాతవాహన యూనివర్సిటీ లో మాత్రం అందుకు భిన్నంగా వాహనాన్ని ఇతర అవసరాలకోసం వాడుతుం డటం విమర్శలకు దారితీస్తుంది.కానీ నిబంధనలకు విరుద్ధంగా ఆ వాహనాన్ని ఎలా బయటి పనుల నిమిత్తం ఉపయోగిస్తున్నారో యూనివర్సిటీ అధికారులే సమాధానం చెప్పాలి..

**నాడు తప్పు..నేడు ఒప్పు:**

యునివర్సిటీల్లో గత కొంతకాలంగా రెగ్యులర్ రిక్రూట్మెంట్స్ లేవు.అందుకే యూజీసీ(యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) గైడ్ లైన్స్ మేరకు ,ప్రభుత్వం ఆమోదించి రిటైర్డ్ అయిన వారిని ఆచార్యులుగా నియమించుకునేందుకు అవకాశం కల్పించింది. యూనివర్సిటీలోమంచి నాణ్యమైన విద్యను అందించేందుకు యూజీసీ నిబంధనల మేరకు కొన్ని యూనివర్సిటీల్లో రిటైర్డ్ అయిన వారిని ఆచార్యులుగా నియమిస్తున్నారు..ఇంతవరకు అంతాబాగానే ఉన్న నూతనంగా విధుల్లో చేరిన అడ్జంక్ట్ప్రొఫెసర్స్ కి పరీక్షల నియంత్రణ విభాగానికి చెందిన వాహనం కేటాయించి వారి అవసరాలకు వాడటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో యూనివర్సిటీ ఖజానాకు నష్టం వాటిల్లు తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు..గతంలో శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, రిటైర్డ్ ప్రొఫెసర్స్ లను తాత్కాలిక పద్ధతిలో విధుల్లోకి తీసుకుంటే బారీగా వ్యతిరేకత రావడంతో వారు యూనివర్సిటీని వదిలి వెళ్ళాల్సి వచ్చింది..ఈ నియామకం ఆనాడు తప్పైంది,ఈనాడు కరెక్ట్ ఎలా అవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇంజనీరింగ్ కాలేజీకి వచ్చిన రిటైర్డ్ ప్రొఫెసర్ కూడా పనిచేయడానికి ఇష్టపడటం లేదని విశ్వసనీయ సమాచారం... యూనివర్సిటీలో మరొక వాహనం ఖాళీగా ఉన్నపట్టికీ ఈ వాహనాన్ని వాడటానికి పాత పగలు, కక్ష్యలు, ప్రతీకారాల సాధింపు అడ్డంకిగా మారాయనే ఆరోపణలు యూనివర్సిటీ లేకపోలేదు... అయితే అది అర్థం కావాలంటే యూనివర్సిటీ రాజకీయం తెలియాలనే చెప్పకనే కొంతమంది చెప్తున్నారు...

**యూనివర్సిటీ అభివృద్దే ముఖ్యం:**

రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ పరీక్షల నియంత్రణ విభాగానికి చెందిన వాహనం యూనివర్సిటీలోనే ఉంటుంది..కొన్నిసార్లు ఇంజనీరింగ్ కాలేజీకి అడ్జంక్ట్ప్రొఫెసర్స్ ను ఆ వాహనం తీసుకువెళ్లింది..విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో అడ్జంక్ట్ ప్రొఫెసర్స్ కి కొన్ని మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగింది..

**యూనివర్సిటీ అభివృద్దే మా లక్ష్యం. యూనివర్సిటీకే వాడుతున్నారు:**

పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ పరీక్షల నియంత్రణ విభాగానికి కేటాయించిన వాహనాన్ని శాతవాహన యూనివర్సిటీ అవసరాల కోసమే వాడుతున్నారు.ఖాళీగా ఉన్నపుడు యూనివర్సిటీలోనే ఉంటుంది.

## ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్గా విధులు నిర్వహిస్తున్న మరి శెట్టి వేణు గోపాల్ మంగళవారం 20వేల లంచం కార్యాలయంలో తీసుకుండగా ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో స్థలానికి సర్వే చేయుటకు వేణు అసిస్టెంట్ సూర్య సూర్యవంశీతో స్థలాన్ని సర్వే చేసి 30000 డిమాండ్ చేయగా, సోమవారం రోజు పదివేలు తీసుకున్నారు. సర్వే రిపోర్టు చేసుకునే సమయంలో అసిస్టెంట్ సూర్య వంశి ద్వారా 20 వేలు లంచాన్ని తీసుకొని సమయంలో పట్టుబడ్డారు. సర్వేయర్ వేణు, అసిస్టెంట్ సూర్య వంశీ అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇద్దరినీ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**హాజరైన ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్**

**మంథని ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రా యాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగురుమామిడి ఎంపీడీఓ సస్పెండ్,

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండల పరిషత్ లో ఒక్కో రోజు ఒక్కో సమస్య, ఒకటి తీరకుండానే మరొక సమస్య ఉత్పన్నం. అధికారుల్లో, ఉద్యోగుల్లో, సిబ్బంది లో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. అధికారి మాట పెడచెవిన పెట్టడం, ఇష్టారాజ్యాంగా వ్యవహరించడం, స్పష్టంగా రెండు వర్గాలు పెంచి పోషించిన తీరు చూస్తే అర్థం అవుతుంది మండల పరిషత్ దారేటు వెళ్తుంది అని. రెండు భాగాలుగా విడి పోయిన తర్వాత సమస్యలు మరింతగా ఎక్కువ అయ్యాయి. అధికారి వేదిస్తున్నాడు అని కలెక్టర్ వరకు వెళ్లిన ఫిర్యాదు అనంతరం అడ్మినిస్ట్రేషన్ సహకారం మరింతగా దూరం కాసాగింది. రెండు వర్గాల్లో గ్యాప్ మరింతగా పెరగసాగింది. ఒకరి మీద మరొకరు పరస్పరం తప్పులు వెదుక్కోవడం పోటీగా పెట్టుకున్నారు. జిల్లా స్థాయి లో అధికారులను సైతం ఎవరికీ వారికే దగ్గర అనుకుంటూ స్వంత గొప్పలకు పోయారు. ఇక మొన్నటి స్థానిక ఎన్నికలకు సంబందించి వార్డు సభ్యుల రిజర్వేషన్ ప్రక్రియ లో రెండు గ్రామాల్లో జాబితా సిద్ధం చేసే క్రమంలో తప్పులు దొర్లాయని, తిరిగి మళ్ళీ సరిచేసి పంపించడం నిరక్ష్యంగా భావించిన కలెక్టర్ ఎంపీడీఓ ను సస్పెండ్ చెయ్యడం జరిగింది. వీరితో బాటుగా ఇదే సమయంలో ఎంపీవో ను కూడా డిప్యుటేషన్ బదిలీ రంగం సిద్ధం చేయటం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇదే సమయంలో డిప్యుటేషన్ ఓవైపు, మండల పరిషత్ లో ఏ అధికారి ఉన్నాడు, బదిలీ అయిందెవరు తెలుసుకోవడం మండల ప్రజలకు కష్టంగా మారిందని ప్రభాత వార్త ద్వారా వాపోతున్నారు. విధుల్లో అలసత్వం వహించిన ఎంపీడీఓ ను మాత్రం కలెక్టర్ సస్పెండ్ చెయ్యటం, అధికారి వేధింపులు అని కార్యదర్శులు కలెక్టర్ కు ఫిర్యాదు చెయ్యటం, ఎంపీవో ను సైతం డిప్యుటేషన్ బదిలీ చెయ్యడం వంటి ఘటనలు మండల పరిషత్ లో చోటు చేసుకున్న పరిణామాలు. మండలానికి ఒక ఎంపీపీ, జడ్పీటీసీ, గ్రామాల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు లేకపోవడం, అధికారులే ప్రత్యేక పాలన అధికారులుగా ఏండ్ల తరబడి ఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో ఇలాంటి సమస్యలే ఉత్పన్నం అవుతాయని చిగురు మామిడి మండల ప్రజలు అంటున్నారు. ఇక మండలం లో అధికార పార్టీ నేతలు అధికారులను పంచుకుంటున్నారు. మాట వింటే ఉంచుతు న్నారు, లేదంటే బదిలీలు చేయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యదర్శులు చెప్పిందే వేదం, తమ మాట వినకపోతే ఫైల్ మూవ్ కావడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా అపుతున్నారని ఆయా గ్రామాల గ్రామస్థులు అనడం గమనార్హం.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపెల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో రామగిరి, జూలపల్లి, ధర్మారం, మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండిరగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లుల్లి సమర్పించాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మ తు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, ఈఈపి ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత మల్లోజులతో పాటు మరో 60మంది నక్సల్స్ లొంగుపాటు.. ?

అందులో భాగంగానే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 2026మార్చి 31కల్ల మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో పీకివేస్తామని పలుసార్లు చేసిన శపథం నిజమనిపిస్తున్నది. అందులో భాగంగానే మంగళవారం మావోయిస్టు అగ్రనేత దివంగత మల్లోజుల కేటేశ్వర్ అలియాస్ కిషన్‌జీ సొదరుడు అయిన మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోను, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన ఆధ్వర్యంలో 10మందికిపై ఎస్‌జెడ్‌సి సభ్యులు, డివిజన్ సభ్యులు కలుపుకుని మొత్తం 60మంది మావోయిస్టులు మహారాష్ట్ర గడ్చిరోలి పోలీస్ ఉన్నతాధికారుల ముందు లొంగిపోవడంతో మావోయిస్టుపార్టీకి మరో పెద్ద బిగ్‌షాక్ తగిలింది. వేణుగోపాల్ (సోను)తో పాటు యాదగిరి, సంధ్యలాంటి సీనియర్ అగ్రనేతలు లొంగిపోయిన వారిలో ఉన్నట్లు తెలుస్తుంది. మల్లోజుల వేణుగోపాల్‌రావు గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ వల్ల ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు పోతున్నాయని, ఉద్యమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని భావించి మావోయిస్టు కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇప్పటికే పలుమార్లు లేఖలు విడుదల చేసారు. దీనితో అటు మావోయిస్టు పార్టీలో, ఇటు ప్రజాసంఘాలలో, మేధావి వర్గాలలో, ప్రజల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఉద్యమంలో ఇక అనవసర త్యాగాలు వద్దంటూ 22పేజీల లేఖలో ఆయుదాలు వీడలన్న నిర్ణయంపై మావోయిస్టు పార్టీ క్యాడర్‌కు క్లారిటీ ఇచ్చారు. వేణుగోపాల్ ప్రకటన ఇవ్వడంతో దేశ వ్యాప్తంగా అలజడి మొదలైంది. మల్లోజుల వేణుగోపాల్ జగిత్యాల జైత్రయాత్రతో ఆయన ఉద్యమజీవితం ప్రారంభమైంది. గత 35సంవత్సరాలుగా నాటి పీపుల్స్‌వార్, నేటి మావోయిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఉద్యమంలో ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ కీలక నేతగా వ్యవహరించాడు. 2011 నవంబర్‌లో బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయన అన్న మల్లోజుల కోటేశ్వర్ అలియాస్ కిషన్‌జీ మృతి చెందారు. ఆ తర్వాత వేణుగోపాల్ భార్య తార అలియాస్ అరుణ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముందు లొంగిపోయింది. అప్పటి నుండి మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టు పార్టీ పంతాకు వ్యతిరేకంగా విధులు నిర్వహించినట్లు మావోయిస్టు పార్టీ ఆరోపిస్తుంది. ఈయనపై మహారాష్ట్రలో కోటి రూపాయల రివార్డు ఉంది. తెలంగాణ రాష్ట్రం పాత కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన మల్లోజుల వేణుగోపాల్ కొంతకాలంగా ఉద్యమానికి దండకారణ్యంలో దూరంగా ఉండి, లేఖలు విడుదల చేయడంతో మావోయిస్టు పార్టీ ఆయనను తప్పుపట్టింది. ఆయన వ్యవహార శైలిపై అనుమానాలు వచ్చిన మావోయిస్టు పార్టీ సహచర కేంద్ర కమిటీ నాయకులు వేణుగోపాల్‌కు ఇష్టంలేకపోతే మావోయిస్టు పార్టీకి ఆయుదాలు అప్పగించి, బయటకు వెళ్లిపోవాలని, లేనిపక్షంలో దండకారణ్యంలో పీపుల్స్ గెరిల్లా సభ్యులు ముట్టడించి ఆయుధాలు పిఎల్జిఏ స్వాధీనం చేసుకుంటుందని పార్టీ లేఖలు విడుదల చేయడంతో కొద్ది రోజుల నుండి వేణుగోపాల్ ఆయనతో ఉన్న మిగతా మావోయిస్టు సభ్యులు పోలీసుల నీడలో ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే మల్లోజుల వేణుగోపాల్‌పై వందకుపైగా కేసులు ఉన్నాయని, 69ఏళ్ల వయస్సులో ఆక్టివ్‌గా ముందుకు సాగాలేకపోతున్నాడని వదంతులు ఉన్నాయి. మంగళవారం లొంగిపోతున్న సమయంలో ఈ 60మంది నక్సలైట్లే కాకుండా మరికొంత నక్సల్స్ నాయకులు లొంగుపాటుకు వస్తారని మహారాష్ట్ర గడ్చిరోలి పోలీసులు లొంగిపోయిన వారిని మీడియాకు చూయించకుండా రాత్రి పొద్దుపోయే వరకు ఎదురుచూసినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. వీరందరిని బుధవారం భారత ప్రధాని మోది ముందు లొంగుపాటు చూయించేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం..? ఇప్పటికి వేణుగోపాల్ ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల నుండి ఎనిమిది ఎకె47లు, మరో ఐదు ఎస్ఎల్ఆర్‌లు, మరికొన్ని తుపాకులు, మందుగుండు సామాగ్రి పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. మల్లోజుల వేణుగోపాల్ ఆయన వెంట ఉన్న మిగతా 60మంది నక్సల్స్ లొంగుపాటును చత్తీస్‌ఘడ్ హోంమంత్రి విజయ్‌వర్మ స్వాగతిస్తున్నటు తెలిసింది.

## ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాల ఉత్సవం

### సంపూర్ణంఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ ఛైర్మన్ వెల్లడి

*అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాలు ముగించుకుని నాలుగవ వసంతంలో అడిగి పెట్టిన శుభ సందర్భంలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు ఈ వసంతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మూడు వసంతాల ముగించుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఛైర్మన్ మమ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మొయినుద్దీన్ మాట్లాడుతూ. మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగిన అలాంటి సందర్భాల్లో హ్యూమన్ రైట్స్ సభ్యులు న్యాయం జరిగేలా చేయాలని తెలిపారు. మానవ హక్కుల గురించి తెలంగాణ రాష్ట్రంలో పునరుద్ధరించాలని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ సంపేట సుధాకర్, జనరల్ సెక్రెటరీ కాసగాని వేణు గౌడ్ , కుమ్మరి సంపత్ కుమార్ ,విక్రమ్ గౌడ్, ప్రెసిడెంట్ విన్నకోట గోవర్ధన్, ఇంచార్జ్ గణిపాక కుమార్, బూర కళ్యాణి, ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## దళారులను నమ్మి మోసపోవద్దు

## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

*అక్టోబర్ 14 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో,రైల్ వికాస్ నిగాం లిమిటెడ్ (ఆర్.వి.ఎన్.ఎల్ ) జనరల్ మేనేజర్ శ్రీ ఆనంద్ చెక్కిళ్ళ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇంచార్జ్ ని సికింద్రాబాద్ లేఖ భవన్లోని ఆర్.వి.ఎన్.ఎల్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో వారిని కలిసి వారిని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారితో రైల్వే జేఏసీ బృందం వారుమాట్లాడుతూ.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఆర్.ఎం.యు నిర్మాణ దశలో ఉండగానే కొంతమంది గుర్తు తెలియని దళారులు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అనేక క్యాటగిరిలో ఉద్యోగ నియమాకాలు చేపిస్తామని నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ ఆశలను కల్పించి వారి వద్ద నుండి లక్షల కొలది డబ్బును వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని తెలంగాణ రైల్వే జేఏసీ దృష్టికి తెలిసిన వెంటనే.ఇట్టి విషయాన్నీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఆర్.ఎం.యు ఇంన్చార్జి అయిన ఆర్.వి.ఎన్.ఎల్ జనరల్ మేనేజర్, ఆనంద్ చెక్కిళ్ల కి దృష్టికి తీసుకెల్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ విషయంలో వారితో చర్చించగా వారు తెలియజేసిన విషయం ఏమిటంటే.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఆర్.ఎం.యు నిర్మాణం జరుగుతున్న ముఖద్వారం యందు తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులు మోసపోకుండా ఉండడం కోసం దళారులకు డబ్బులు ఇవ్వకుండా రైల్వేలో ఉద్యోగాలు రైల్వే సంస్థ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియమాకలు జరుగుతాయని ఒక బోర్డు ఏర్పాటు చేయమని చెప్పారు వారు మాతో మాట్లాడుతూ భారత రైల్వే సంస్థలో దళారుల ద్వారా, ఏజెంట్ల ద్వారా, సంఘాల వల్ల, ప్రైవేటు సంస్థల వల్ల ఉద్యోగ నియామకాలు జరగవని భారత రైల్వే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసిన ఆర్.ఆర్.ఆర్బీ ఆర్.ఆర్.సి ద్వారానే సరైన పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని,కాబట్టి నిరుద్యోగ యువతీ యువకులను మోసపోకుండా అరికట్టి అవసరమైతే మీ రైల్వే జేఏసీ వారు స్వచ్ఛంద సంస్థల ద్వారా కోచింగ్ సెంటర్లు నిర్మాణం చేయించి ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులను ట్రైనింగ్ ఇచ్చి రైల్వే ఉద్యోగాల పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే విధంగా రైల్వే జేఏసీ వారు అలాంటి వారికి తోడ్పడాలని వారి సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్: దేవులపల్లి రాఘవేందర్, ఛైర్మన్ కోండ్ర నర్సింగరావు, కో,కన్వీనర్,జి.భాస్కర్,ఎం రాజయ్య, వైస్,ఛై ర్మన్,జిట ్ట.రాజలింగ ం,సామాజిక వేత్త,శిరుమళ్ళ.రమేష్ పాల్గొన్నారు.

# దొంగలు దూరిన సంఘం పాపం పండింది

**"పేట సొసైటీ" బండారం బయటపడింది**

**"మానేపల్లి" దోపిడీ లక్షల్లో ఉన్నదంటూ నివేదికలు**

**అంతులేని అవినీతి భాగోతం విచారణకు చిక్కింది**

**ఇదంతా పాలకమండలి చేతగాని తనమన్న నివేదిక**

**ప్రసిడెంట్‌తో సహా పాలకమండలి అంతా బాధ్యత వహించాలి**

**ఈమేరకు సమన్లు జారీ**

**సహకార సంఘాన్నే రద్దుచేసే స్థాయిలో అక్రమాలు**

**రోజుకో వ్యవహారం వెలుగు చూస్తున్నది**

*అశ్వారావుపేట/ప్రభాతవార్త*

అశ్వారావుపేట సహకార సంఘ అవినీతి అక్రమాలపై ఓ విచారణా నివేదిక సిద్ధమైంది. రూ.లక్షలు కాజేశారంటూ అందులో సమగ్ర వివరాలను స్వయానా విచారణాధికారే పొందుపరచడం గమనార్హం. దోపిడీని అడ్డుకోలేని పాలకమండలి చేతగాని తనాన్నీ ఇందులో ప్రత్యేకంగా ఎత్తి చూపుతూ..,తెలంగాణా సహకార చట్టం సెక్షన్ 55 సబ్‌సెక్షన్(2) ద్వారా 10.10.2025 తేదీపై ప్రసిడెంట్‌తో సహా ఇదే పాలకమండలి సభ్యులందరికీ ఆ అధికారి "సమన్" జారీ చేశారు. ఈనెల 18 వ తేదీన విచారణకు హాజరై ఈ కింది అక్రమాలు, అవినీతికి సంబంధించి సంజాయిషీ ఇవ్వాలని అందులో ఆదేశించారు.

**అవేమిటో పరిశీలిద్దాం.**

**ధృవపడిన మానేపల్లి అవినీతి**

సస్పెన్షన్‌కు గురయిన కార్యదర్శి మానేపల్లి విజయబాబు అవినీతి అక్రమాలను ఈ సమన్లో వివరంగా పేర్కొన్నారు. ఇంతకుమునుపే చెప్పుకున్నట్లు స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి, రూ.4,76,996(ఇందులోనుంచి రూ.21331 తీసేయాలి), వైఎస్ఆర్ హార్టికల్చర్ నుంచి రూ.83600, అలానే కోకోనట్ గ్రోయర్స్ నుంచి రూ.86184, మొత్తం కలిపితే రూ.6,25,449 లు సొసైటీ అక్కౌంట్‌కి దక్కాల్సి ఉండగా మొత్తం దారిమళ్ళినట్లు గుర్తించి, నివేదికలో నమోదు చేశారు. ఈ లావాదేవీ ఎరువుల విక్రయానికి సంబంధించింది. అలానే 23.09.2024 తేదీనాటి రూ.1,45,000 ల ఫర్టిలైజర్ సేల్స్ డబ్బు ఏమయిందో తెలియట్లేదని, ఇది అసలు రికార్డుల్లోకే రాలేదని స్పష్టం చేశారు. అన్నింటికన్నా దారుణమేమంటే బినామీ రైతుల పేరుతో యూరియా, సూపర్, పొటాష్ విక్రయాలు చేసినట్లు రికార్డుల్లో చూపించి ఆడబ్బు దుర్వినియోగపరచినట్లు నివేదించారు. 21.01.2019 తేదీనాడు.,అడగల అరుణ, దూపకుంట్ల హిమగిరి, గుడిమళ్ళ సందీప్‌కుమార్ లను రైతులుగా సేల్‌రిజిస్టర్లో చూపించి రూ.2,29,444 ల డబ్బుని ఇతర సంస్థల పేర్లతో దారి మళ్ళించినందుకు వడ్డీతో సహా రికవరీ చేయాల్సి ఉంటుందని అందులో చెప్పారు. దీన్తోబాటు దాన్యం వ్యాపారమనీ, మరేదో అనీ...,2021 నుంచి 2024 సంవత్సరాల మధ్య కాలంలో రూ.459577 ల అనుమానాస్పద కల్పిత ఖర్చు (ఇన్‌కర్డ్ ఫిక్టియస్) ని మానేపల్లి విజయబాబు రికార్డుల్లో చూపించినట్లు నివేదించారు. అలానే గన్నిబ్యాగ్స్ షార్టేజ్ రావడంతో సివిల్‌సప్లయిస్ వారు సొసైటీ సొమ్మునుంచి రూ.1,29,357 లను కత్తిరించేశారని, ఈ నిర్వాకం కూడా విజయబాబుదేనని వివరించారు. ఇతని అక్రమం ఇంతటితో ఆగలేదని, దమ్మపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీనుంచి 60 టార్పాలిన్స్, 8 ప్యాడీ క్లీనర్స్, 10 మాయిశ్చర్ మీటర్స్, 6 వేయింగ్ మిషన్స్, 3 హస్క్ రిమూవర్స్, 3 క్యాలీపర్స్‌ని.,అశ్వారావుపేట, ఊట్లపల్లి దాన్యం సేకరణ కేంద్రాల అవసరాలకోసమని తెచ్చి ఇరిగి ఇవ్వకపోవడంతో, అగ్రికల్చర్ మార్కెటింగ్ దమ్మపేట వారు లేఖ ఇచ్చారని, ఇప్పటికైనా వస్తువులు తిరిగి ఇవ్వకుంటే.,ఖరీదు కడతామని హెచ్చరించినట్లుగా కూడా ఈ సమన్‌కు సంబంధించిన ఉత్తర్వుల్లో విచారణాధికారి పొందుపరిచారు. సెక్షన్ 31ఎ ఆఫ్ టిసిఎస్ ఏక్ట్ ప్రకారం ఈ మానేపల్లి విజయబాబు చేసింది చాలా పెద్ద ఆర్థిక నేరమని, దీన్ని పర్యవేక్షించలేని, అదుపుచేయలేని సొసైటీ పాలకమండలి యావత్తూ (ప్రసిడెంట్‌తో పాటు) ఇందుకు మానేపల్లితో సరిసమానమైన బాధ్యత వహించాలని, అందువల్ల ఈనెల 18 వ తేదీన జరుగబోయే విచారణకు అందరూ హాజపై ఈ అక్రమాలు అవినీతికి సంబంధించి సంజాయిషీ ఇచ్చుకోవాలని ఆ సమన్లో ఆదేశించారు.




## రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన డైరెక్టర్

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:*

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌ను సంస్థ డైరెక్టర్ (పిపి)



మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రెస్క్యూ స్టేషన్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో దేశానికి సేవలందించడంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, సింగరేణి ముందు వరుసలో ఉంటుందని అన్నారు. నాగపూర్‌లో జరగనున్న ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో పురుష, మహిళల జట్లు పాల్గొని మంచి ప్రదర్శన కనబర్చి బహుమతులు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ జి.రాజేందర్ రెడ్డి తదితరులున్నారు.

## రికవరీ చేసిన మొబైల్ బాధితునికి అప్పగింత

*ఓదెల ప్రభాత వార్త.*

ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లు పిట్టల మహేష్ ఎస్సైకి తెలుపగా అతని ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోట్రాల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈ ఐఆర్ . జీవోవి.ఐఎన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సిఈఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు



వేసి ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి అట్టి సెల్ ఫోన్ ను మంగళవారం ఎస్సై దీకొండ రమేష్ పోలీసు స్టేషన్ వద్ద బాధితుడు మహేష్ కు సుమారు 45 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ అందజేశారు అనంతరం ఎస్ ఐ రమేశ్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోట్రాల్ ద్వారా అట్టి నెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ఫోను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు మొబైల్ ఫోన్ తీసుకున్న బాధితుడు మహేష్ ఎస్సై రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పార్కెలగండిలో

## విద్యుత్‌శాఖ పొలంబాట

*దమ్మపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

విద్యుత్ శాఖ ఆద్వర్యంలో మండలంలోని పార్కలగండి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిఇ నందయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ అందరూ కెపాసిటర్లు బిగించుకోవాలని, ఆటో స్టాటర్ల వినియోగం తగ్గించాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ వెంకటరత్నం, ఎఇ సాయికిరణ్, వెంకటేశ్వర్లు, పైడి వెంకటేశ్వర్లు, కోయ్యల అచ్యుతరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ కి నిరసనగా సంతకాల సేకరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నరేంద్ర మోదీ బీజేపీ పార్టీ చేసిన ఓట్ చోరీకి నిరసనగా తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, శ్రీజువ్వాడి కృష్ణ రావు సూచన మేరకు శ్రీ తిరుమల గంగాధర్ సమక్షంలో 30 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏంబేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఓట్ చోరీ కి నిరసనగా సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, ఏంబేరి రవి, ఫహీం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో గంజాయి పట్టివేత

**మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :**




మేడిపల్లి మండలంలో గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మేడిపల్లి గ్రామ శివారులో కథలాపూర్ మండలానికి చెందిన బద్దం నాగరాజు అని వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతన్ని తనిఖీ చేయగా, అతని వద్ద 200 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రజలను కోరారు. గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా లేదా వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.గంజాయి పట్టుకున్న మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డిని, కానిస్టేబుల్ నాగరాజు, సిబ్బందిని ఎస్సై అశోక్ కుమార్, మెట్పల్లి డీఎస్పీ ఏ. రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రొజెక్టర్ అందజేత

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు డిజిటల్ బోధనా సౌకర్యం కోసం వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి మన ఊరు ఫౌండేషన్ వల్లంపల్లి ఆధ్వర్యంలో రూ. 32వేల విలువ గల ప్రొజెక్టర్ విరాళంగా అందజేశారు. నేటి ఆధునిక కాలంలో నిత్యం మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి డిజిటల్ మాధ్యమం తోడ్పడుతుందని, కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా పాఠ్యాంశాల బోధనకు ఇది ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాలేజీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మార్గం నర్సా రెడ్డి, చేపూరి నాగరాజు, పుల్లూరి దేవయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ దర్శనాలపై రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని స్వాగతించిన బీజేపీ

**మేడిపల్లిభీమారం, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు దర్శనాలను నిలిపివేస్తూ, ఏకాంత సేవలు చేస్తూ, అర్జిత సేవలు, భక్తుల దర్శనాలను భీమన్న ఆలయంలోకి మార్చడాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ విషయమై బీజేపీ ఆందోళన చేయగా, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సూచనలను పరిగణనలోకి తీసుకుని



రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. హిందువుల మనో భావాలను, భక్తుల నమ్మకాలను దెబ్బతీయకుండా, రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను, అర్జిత సేవలను తిరిగి ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని బీజేపీ స్వాగతించింది.మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్ మాట్లాడుతూ బీజేపీ ఎప్పుడూ అభివృద్ధికి ఆటంకం కాదని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిని ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో భక్తులకు రాజన్నను దూరం చేయడాన్ని, భీమన్న ఆలయంలో అర్జిత సేవలను నిర్వహించడాన్ని మాత్రమే వ్యతిరేకించామని తెలిపారు. తమ ఆందోళన, పార్లమెంటు సభ్యులు ఇచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం హర్షదాయకమని, దానిని స్వాగతిస్తున్నామని చెప్పారు. హిందువుల, భక్తుల మనోభావాలను కాపాడటమే బీజేపీ ఏకైక లక్ష్యమని చెబుతూ, ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, ధర్మ రెడ్డి, తిరుపతి, వంశీ, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘన సన్మానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి ఎంపీడీవో పద్మావతి బదిలీపై కరీంనగర్ జిల్లాకు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా మేడిపల్లి మండల పంచాయతీ అధికారి నీరజ ఆధ్వర్యం లో మండల పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఎంపీడీవోని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంన్నర కాలంగా ఎంపీడీవో పద్మావతి మండల అభివృద్ధికి తోడ్పడుతూ అన్నివేళలా ప్రజలకు విశేష సేవలు అందించినందుకుగాను కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమారం ఇంచార్జీ ఎంపీడీఓ, ఎంపీఓ నీరజ , సూపరింటెండెంట్ అబ్దుల్ ఖయ్యూమ్ , మండల పంచాయతి కార్యదర్శుల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు ...

## ఓటు చోరీపై సంతకాల సేకరణ

**మల్లాపూర్ ప్రభాతవార్త**



మల్లాపూర్ మండలం లోని సిర్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరికి వ్యతిరేకంగా మంగళవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరితో అధికారం లోకి వచ్చిందని దీనికి నిరసనగా కోరుట్ల ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావు ఆదేశాలతో సంతకాల సేకరణ నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఏలేటి అంజన్న ,నల్ల శ్రీనివాస్,పెంట శ్రీనివాస్,బద్దం శేఖర్,సోమ నాగార్జున, కొత్తూరు సంతోష్,గడ్డం శ్రీధర్,గడ్డం లక్ష్మతి రెడ్డి,మిల్కా నవీన్,మాధవరెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన డిఐఈఓ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి నారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ కళాశాల భ్రమతుల కోసం రూ. 12 లక్షలు మంజూరు చేశారన్నారు. ఇట్టి నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించి, విద్యార్థుల ఆట సామాగ్రి కోసం రూ. 10వేలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్, ఎన్ఎస్ఎస్పిఓ గంగా ప్రసాద్, అధ్యాపకులు శ్రీనివాస్, హబీబ్, సాదిక్, ఫాతిమా, ఫిరోజ్, సంధ్య, స్వరూప, వసుధ, రహమత్, అలీ, సంజీవ్, అమ్మ ఆదర్శ కళాశాల చైర్మన్ షేక్ ఇమ్రాన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## వరి పొలాలను పర్యవేక్షించిన ఏఈఓ నరేష్ కుమార్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ఏకిన్పూర్లో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) నరేష్ కుమార్ వరి పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణంలో సంభవిస్తున్న ఆకస్మిక మార్పుల వల్ల వరి పంటలకు దోమ కాటు ముప్పు పెరుగుతోందని ఆయన హెచ్చరించారు. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో కూడిన మేఘావృత వాతావరణం వరుసగా మారడం వల్ల దోమలు వేగంగా వృద్ధి చెందుతున్నాయని, రైతులు ప్రతిరోజూ తమ వరి పొలాలను నిశితంగా పర్యవేక్షించడం అత్యవసరమన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏఈఓ నరేష్ కుమార్ యువ రైతు కాశిరెడ్డి వెంకట్ రెడ్డి పొలాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, వెంకట్ రెడ్డి పొలంలో దోమల ఉధృతి ఆందోళనకరంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, సిఫార్సు చేసిన పురుగుమందులను పిచికారీ చేయాలని సూచించారు. ఎస్సెట్, ఎథిప్రోల్, పైమెట్రోజైన్, లేదా ఇమిడాక్లోప్రిడ్, లేదా డైనోటెఫురాన్ ఈ మందులను సరైన మోతాదులో, సరైన పద్ధతిలో పిచికారీ చేయడం ద్వారా వరి పంటను దోమల బారి నుండి కాపాడుకోవచ్చని ఏఈఓ నరేష్ కుమార్ రైతులకు వివరించారు.

## అంగన్వాడి పాఠశాలలో పోషణ మాసం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ విలువల గురించి, జంక్ ఫుడ్స్ వలన కలిగే అనర్థాల గురించి సీడీపీఓ మనమ్మ, సూపెర్వైజర్ రాధిక పిల్లల తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తమ పిల్లలకు పోషకాహారం అందిస్తామంటూ తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు......



## బీసీలను అణిచివేస్తే తీవ్ర పరిణామాలు

**-జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్**

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జనాభలో అధిక శాతం ఉన్న బీసీ కులస్తులను అణిచివేసేందుకు కుట్రలు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలంటూ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రధాన రహదారిపై మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రిజర్వేషన్ల అడ్డుకునేందుకు కొంత మంది అగ్రకుల నాయకులు కుట్ర పన్నుతున్నారన్నారు. సామాజిక న్యాయం లభించేందుకే తాము ఉద్యమాలు చేస్తున్నామన్నారు. శాంతియుతంగా, రాజ్యాంగ ప్రకారం తమకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలన్నారు. కొంత మంది కుట్ర దారుల ఎత్తుగడలను తాము తిప్పికొడుతామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, అధికార ప్రతినిధి మరుపాల వీరస్వామి, యూత్ అధ్యక్షుడు కడారి సురేష్, జిల్లా కార్యదర్శులు సంగెం రమేష్, మేర్గు శంకర్‌లింగం, ముత్యం చేరాలు, బూర సుదర్శన్‌గౌడ్, కుసుమ నరేందర్, మహిళా అధ్యక్షురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, నర్సయ్యగౌడ్, కుండె కుమారస్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మంగళవారం చెన్నారావుపేట మండల పంచాయతీ కార్యదర్శులు కలిశారు. ఇటీవలే ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందడంతో వారంతా ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి ఎమ్మెల్యేను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దబ్బేట కృష్ణంరాజు, మండల అధ్యక్షుడు గొడిశాల వికాస్, కార్యదర్శులు కత్తెరపల్లి రాజు, శ్యామ్, నర్సింహరాములు, రమేష్, చేరాలు, సంతోష్, రంజిత్, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లికి అప్పగించిన నర్సంపేట డిపో ఉద్యోగులు

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



తప్పిపోయిన బాలికను తిరిగి మంగళవారం నర్సంపేట డిపో ఉద్యోగులు తన తల్లి చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళితే కండక్టర్ కొలిపాక రాంబాబు, డ్రైవర్ శ్రీను డ్యూటీ లో వరంగల్ బస్టాండ్ నుండి నర్సంపేట కి వస్తున్న క్రమంలో స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న అమ్మాయిని చూసారు. ఆమె ఉదయం ఇదే బస్సు ఎక్కి మళ్ళీ తిరుగు ప్రయాణం కొరకు అదే బస్సు ఎక్కింది. అనుమానం వచ్చి అమ్మాయిని వివరాలు అడగగా ఆమె గట్టి గీత మాధురి వయస్సు 11స.లు కొత్తగూడ మండలం ముస్మి గ్రామం అని చెప్పింది. స్కూల్ కి వెళ్లకుండా ఆమె వరంగల్‌కు వచ్చినట్లు ఆ బాలిక పేర్కొనగా తల్లికి ఫోన్‌ద్వారా సమాచారం అందించి, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ ఆదేశానుసరం డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆర్‌టిహరిప్రసాద్ సూపర్ వైజర్ల సమక్షంలో అమ్మాయిని తల్లికి అప్పగించారు. వారు డిపో అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ పట్టుదల ఎంతో ముఖ్యం

**-డీఈవో రంగయ్యనాయుడు**

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



నేటి పోటి ప్రపంచలో రాణించాలంటే విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్యానాయుడు అన్నారు. చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే మధ్యాహ్నభోజన నిర్వహణ ఎలా చేస్తున్నారు అందుకు సంబంధించిన ఆహార పదార్థాలను పరిశీలించి తరగతుల గదులకు వెళ్లి విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల బాలికలకు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్ ఉందన్నారు. పాఠశాల స్థాయి నుండే పోటి తత్వం అలవర్చుకోవడం ఎంతో మంచిదన్నారు. రాభోయే పది వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలన్నారు. అలాగే స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుల డిజిటల్ లెర్నింగ్‌పై నిర్వహించే తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ, స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గాలికుంటువ్యాది నివారణ టీకాల కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

నేటి నుండి మండలంలో ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట పశువైద్యాధికారి డా.మంజిలాల్ తెలిపారు. ఈ నెల 15న ఖాదర్‌పేట, లింగగిరి, కోనాపురం, 16న సూర్యపేటతండా, కాల్‌నాయక్‌తండా, 17న గొల్లబామతండా, తోపనగడ్డతండా, 18న గొల్లపల్లి, బాపునగర్, 21న జోజిపేటనారాయణతండా, లింగాపురం, 22న పాపయ్యపేట, సూర్యపేటతండా, 23న ధర్మతండా, 24న అమృతండా, కందిగడ్డతండా, ఉప్పరపల్లి, 25న బోజర్వు, 27న పుల్లయ్యబోడుతండా, పత్తినాయక్‌తండా, 28న ఎల్లాయిగూడెం, 29న చెరువుకొమ్ముతండా, అమీనాబాద్, 30న పదహారుచింతల్‌తండా, 31 బోడమాణిక్యతండా, నవంబర్ 1న తిమ్మరాయినిపహాడ్, జల్లి, 4న అక్కల్‌చెడ, 5న ఈర్యతండా, 6న చెన్నారావుపేట గ్రామాలలో శిబిరాలు ఉంటున్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## స్నేహ సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

గ్రామాల్లో ఉన్నటువంటి స్నేహ సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఉప్పరపల్లి పాఠశాల హెచ్‌ఎం జయ అన్నారు. స్థానిక పాఠశాలలో ఐకేపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వీవోఏలకు స్నేహ సంఘాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ నైపుణ్యం వికాసం పెంపొందించేందుకు ఈ సంఘాలు తోడ్పాటును అందిస్తాయన్నారు. కేవలం ఈ సంఘాలు గ్రామాల్లో బాలికలను యువతులను సంఘటితం చేస్తాయన్నారు. వారు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు పరిష్కరించేందుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, రజిత, ఏఎన్‌ఎం రజిత, గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీవోఏలు శ్యామ్, శరత్‌బాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం

**-ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి**

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త



కార్మిక హక్కుల రక్షణకు, అమలు కావడానికి ఐక్యతతో పోరాటమే ఏకైక మార్గమని ఆ దిశలో కార్మిక వర్గం ముందుకు సాగాలని ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఐరన్ హార్డ్వేర్ మరియు ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ సమావేశం సంఘ అధ్యక్షులు పాశం రాజిరెడ్డి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఈ క్రమంలో ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనాలు ఇతర కార్మిక ప్రయోజనాలు అమలు కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ ఆచరణకు నోచుకోవడం లేదని కార్మిక శాఖ తగిన విధంగా దృష్టి పెట్టకపోవడంతో షాపుల్లో పనిచేసే కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా తక్షణమే వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులను గుర్తించి కార్మికుల వర్తించే హక్కులను చట్టాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తూనే హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ సలహాదారులు మహమ్మద్ మాషూక్, ప్రధాన కార్యదర్శి కుడుతల రాజు, కోశాధికారి సముద్రాల అశోక్, ఉపాధ్యక్షుడు ముత్యాల భద్రయ్య, నాయకులు శ్రీను, శ్రావణ్, మల్లయ్య, మని, కృష్ణమూర్తి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యార్థులకు సాంకేతిక రంగంలో విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యపై ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని జిల్లా విద్యాధికారి బి. రంగయ్య నాయుడు అన్నారు. నర్సంపేట మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల, జయముకి ఇంజనీరింగ్ కళాశాలలలో డిజిటల్ లెర్నింగ్ పై గణిత,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు అందిస్తున్న శిక్షణలో భాగంగా మంగళవారం శిక్షణ శిబిరాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యాపరంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన సాగాలని ప్రభుత్వం డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు సాంకేతికంగా కంప్యూటర్ లపై అవగాహన కల్పించాలన్నారు. సాంకేతిక విద్యనువిద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదుగుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలలో డిజిటల్ విద్య నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 13 మండలాలకు చెందిన గణిత,భౌతిక శాస్త్ర బోధన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కొర్ర సారయ్య, ఏఎంవో సుజన్‌తేజ్, సరళ, శిబిరం ఇన్చార్జులు భిక్షపతి, పాపమ్మ, ఎస్ఆర్పీలు రాజప్రభు, సురేష్ కుమార్ సుధాకర్, గణేష్ కుమార్ ఉల్లాస్ ఇంచార్జి రాజేంద్రప్రసాద్ 16 మంది డిఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 18న జరిగే బీసీ బందుకు ప్రజలు సహకరించాలి.

**బీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్.**

**మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త :** 18న జరిగే బీసీ బందుకు ప్రజలు సహకరించాలి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 18న బందు పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీసీ అందరూ సంఘాల వారిగా పాల్గొని విజయవంతం చేయాలని మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మెట్పల్లి మండల అధ్యక్షులు దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్, మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం జీవో నెంబర్ 9 ద్వారా 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి బీసీ నాయకులు అందరు కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కానీ కొందరు వ్యతిరేకులు ఇట్టి



జీవ నిరూపదాలు హైకోర్టు వెళ్లి స్టే తేవడం ద్వారా బీసీ ఐక్య కార్యచలన సమావేశం మంగళవారం జరుపుకొని ఈ నెల 18న బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని దీనికి అందరు బీసీ సంఘాల వారు మద్దతు తెలిపారని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం కోల రాజేందర్, బెస్త సంఘం నాయకులు పల్లికొండ ప్రవీణ్, ముదిరాజ్ సంఘం జంగిటి శ్రీధర్, నాయి బ్రాహ్మణ సంఘం రాజారావు రాజశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత స్థాయి అవకాశాలు అందుకోవచ్చని మెటుపల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ,పిజీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు పట్టణంలో మంగళవారం జరుగగా..ముఖ్య అతిధిగా ఆర్డీవో శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పది సంవత్సరాలు కష్టపడితే 60 సంవత్సరాల భవిష్యత్తు ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే కళాశాల కరెస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి సమయం అత్యంత విలువైందని, సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్ఐ3 గంగాధర్, ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ రాజ్, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎంపీపీ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా ఎన్నికలు జరిగాయి. అందులో జిల్లా అధ్యక్షునిగా చీటీ శ్రీనివాస్ ఎన్నికై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా రెండు రోజుల క్రితం వారు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న తిమ్మా పూర్ గ్రామానికి చెందిన లోక రమణారెడ్డిని తన కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవిని కట్టబెట్టారు.దీంతో మంగళవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఆయన నివాసంలో లోక రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో బాస మురళి, దేశబోయిని మల్లేష్, రాజేశుని నారాయణ,రాజేషుని రాజ్ కుమార్, బోడ వెంకటేష్, సచిన్ పాల్గొన్నారు.

## వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

**వ్యవసాయ అధికారి రాజకుమార్.**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలు వరి పొలాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఆలస్యంగా నాట్లు వేసుకున్న పొలాలలో ప్రస్తుతం ఎండు తెగులు గమనించడం



జరిగింది. నివారణ కోసం ప్లాంటోమైసిన్ ప్లస్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందుని 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసికోవాలి. అదేవిధంగా తరువాత పలుపొసుకునే దశలో కనిపించె కంకి నల్లి మరియు కాటుక తెగులు నివారణకు స్పైరొమేసిఫ్ 200 ఎం ఎల్+ ప్రొపైకానాజోలు 100ఎంఎల్ ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లిటరసీ శిక్షణను సందర్శించిన డీఈఓ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు కోరుట్ల, భీమారం,మేడిపల్లి,కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుల డిజిటల్ లిటరసి పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ను జిల్లా విద్యాధికారి కె.రాము పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరి విద్యార్థులకు కోడింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ లిటరసి పై అవగాహన కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె.రాజేష్,కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం,ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి మధు, ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్,రిసోర్స్ పర్సన్స్ కె.రాజ్ కుమార్, నాగరాజు,సంతోష్ సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి

**జిల్లా విద్యాశాఖాధికారి రాము.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ,నేటి కంప్యూటర్ యుగానికి కావాల్సిన ఏఐ సాంకేతికత,కోడింగ్ వంటివి నేర్చుకోవాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు.పట్టణంలోని ఓ ప్రైవేటు కలశాలలో ఉపాధ్యాయులకు డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాము హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కోడింగ్,ఏ.ఐ పై శిక్షణ ఇవ్వాలని, రాబోయే రోజుల్లో ప్రతీ పాఠశాలకు 5 కంప్యూటర్ లు రాబోతున్నాయని, వీటి ద్వారా గణితం,ఫిజికల్ సైన్స్,ఉపాధ్యాయులు విద్యార్థులకు కోడింగ్ నేర్పాలని సూచించారు. ఈకార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రాజేశ్, మెటుపల్లి, ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారులు మేకల చంద్రశేఖర్, మధు,రిసోర్స్ పర్సన్ లు నాగరాజు,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోషక ఆహారాన్ని అందించాలి

**కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి**



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలున్న సమతులాహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరిచేరవని, ఆరోగ్య సంరక్షణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అవగాహన కల్పించారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువు, చూసి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకుని, సప్లిమెంటరీ పోషకాహార కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరిపి పోషకాల లోపాన్ని అధిగమించడానికి పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలు వివరించారు. అంగన్‌వాడి టీచర్ల వివిధ రకాల వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల వలన కలిగే లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు,మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో సుల్తాన్ చాంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో 3 లక్షల 87వేల 494 విలువ గల 954 పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నడి కట్ల సందీప్ మాట్లాడుతూ ఈ విలువైన పుస్తకాల ను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థానం పొందాలి అని ఆకాంక్షించారు. కామర్స్, బిజినెస్ మేనేజ్ మెంట్, కెమిస్ట్రీ, హిందీ, జియాలజీ, జియోగ్రఫీ, ఎన్విరాన్మెంటల్ వంటి ప్రధానాంశాలకు సంబంధించిన 954 పైగా పుస్తకాలు సుల్తాన్ చంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ ఈ పుస్తకాలు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఆర్థికంగా బలహీనమైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అనంతరం సుల్తాన్ చాంద్ ట్రస్ట్,



న్యూ ఢిల్లీ చైర్మన్ జీడి. చౌదరి, ట్రస్టీ సభ్యుడు పిఎన్ శ్రీకాంత్ లను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, కళాశాల ఇన్చార్జ్ లైబ్రేరియన్ డాక్టర్ ఈ .రాజకుమార్, నాన్ టీచింగ్ సిబ్బంది అల్యూమిని అసోసియేషన్, సిపిడిసి సభ్యులు, ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బూర్ల నరేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువయ్యేలా పోలీసు విధులు ఉండాలి

### గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. మంగళవారము గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ, పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. గ్రామ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో సత్సంబంధాలు మెరుగు పరిచి గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థ వ్యవస్థ పటిష్టం చేయాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని



తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని కోరారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నేత కు బర్త్ డేవిషెస్ తెలిపిన కేటీఆర్



*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్ల మధు తన బర్త్డేను పురస్కరించుకొని మంగళవారం హైదరాబాదులో కేటీఆర్,కొండూరు రవీందర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా మాట్ల మధుకు కేటీఆర్,కొండూరి రవీంద్రరావు లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దర్శనాల పట్ల ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

### .బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు..

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.రాజన్న భక్తుల మనోభావాలకు అనుగుణంగా బిజెపి పోరాటం ద్వారా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్ తో కలిసి మాట్లాడారు.రాజన్న భక్తులకు యధావిధిగా దర్శనాలు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించడం బిజెపి పార్టీ నైతిక విజయం అని బిజెపి నాయకులు పేర్కొన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్



ఆదేశాల మేరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు,మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు, కోస్ని వినయ్ యాదవ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, పోకల శ్రీనివాస్,ఇటుకల మహేందర్, పొన్నం శ్రీనివాస్, జిందం నరేష్, బక్కశెట్టి రాజు,కన్నె అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## రాజన్న గుడి అభివృద్ధికి బిజెపి వ్యతిరేకం కాదు

### బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

వేములవాడ రాజన్న గుడి అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజన్న దర్శనాలను భీమన్న ఆలయంలో దర్శనాలను వ్యతిరేకమే తప్ప గుడి అభివృద్ధికి వ్యతిరేకం కాదన్నారు. భక్తుల మనోభావాలను ఆశలకు విరుద్ధంగా చర్యలు చేపడితే భక్తులకు అండగా బిజెపి పోరాటం



చేస్తుందన్నారు . రాజన్న ఆలయంలో దర్శనాలను యధావిధిగా గర్భగుడిలోనే కొనసాగడానికి తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్య రాంప్రసాద్, మోర రవి, సూరం వినయ్, దూడం సురేష్, దేవేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, సిద్ధి రాజు, వైశాలి, వేముల సురేష్, మురళి, గాలి శ్రీనివాస్, శ్రీధర్, శేఖర్,రామారావు తదితరులు పాల్గొన్నారు

## రైతుబిడ్డకు ఎం బి బి ఎస్ సీటు




*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని మారుమూల గ్రామానికి చెందిన రైతు బిడ్డ ఎం బి బి ఎస్ సీటు సాధించింది.దాచారం గ్రామానికి చెందిన చెప్యాల సుజాత గంగాధర్ ల కూతురు గౌతమి కష్టపడి చదివి తమ కలను నెరవేర్చింది.కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించింది గౌతమి. దాచారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన చెప్యాల గౌతమి నీట్ లో ఎంబీబీఎస్ సీటు సాధించింది.కరీంనగర్ లోని ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీటు సాధించడం గర్వంగా ఉందని విద్యార్థి తెలిపారు.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు, విద్యార్థులు గౌతమికి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి,బాలగౌడ్,ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తో పాటుగా విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ప్రచారంలో నియోజకవర్గ నాయకులు



*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమానికి మానకొండూర్ నియోజక వర్గ బి ఆర్ ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు.అధిష్టానం సూచన మేరకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో జి వి రావు, రవీందర్,వెంకన్న, శ్రీనివాసరెడ్డి,లక్ష్మణ్,శేఖర్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు పల్లెనర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి ఉన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ మంగళవారం సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉండి సేవలందిస్తున్న ట్లు తెలిపారు. నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటుచేసిన సెస్ డైరెక్టర్ కు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెస్ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# సర్క్యులర్‌పై బిజెపి హర్షం

*వేములవాడ, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనలతో వేములవాడ రాజన్న గుడిలో అర్జిత సేవలతోపాటు ఆకు పూజలు, అన్నపూజ, కోడె మొక్కులు ఆలయ ప్రాంగణంలోనే కొనసాగిస్తామని ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం ద్వారా సర్క్యూర్ జారీ చేయడాన్ని బిజెపి పక్షాన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిజెపి అభివృద్ధికి వ్యతిరేకం కాదని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలోనే భక్తులకు దర్శనం కల్పించాలనే తమ ఆలోచన ప్రభుత్వానికి అర్థమైంది కానీ, స్థానికంగా ఉన్న కొందరు నాయకులకు అర్థం కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, పొన్నాల తిరుపతి, బండ మల్లేశం, శీలం రాజు, చంటి మహేష్, రేగుల రాజ్‌కుమార్, రాపల్లి శ్రీధర్, రేగుల సంతోష్ బాబు, వివేక్ రెడ్డి తదితరులున్నారు.

## మానవత్వానికి మారు పేరు

*వేములవాడ, ప్రభాతవార్త:*



, కొనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించ ుకో వడంలో భాగంగా కట్టుకాలువ, వేములవాడ నుంచి విద్యార్థులను పాఠశాలలకు ఉచితంగా తీసుకు రావాలని రవాణా సౌకర్య ఖర్చులు భరిస్తామని గొప్ప ఆలోచనతో కొనాయిపల్లి పాఠశాలకు మంగళవారం రూ.10వేలు అందజేశాడు. ఆయన ఉధార స్వభావానికి పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## సామాజిక కేంద్ర వసతులపై సర్వే

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక కేంద్ర వసతులపై దేశ అడ్మినిస్ట్రేటివ్ కళాశాల సిబ్బంది మంగళవారము సర్వే నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పరిపాలన వైద్యులు సందేశ్, సూపరిండెంట్ సృజన్, ఆర్ ఎంఓ సింధుజ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. .

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి**

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు..**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పేర్కొన్నారు....బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ బి. సత్యప్రసాద్



పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు . జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులకు సంబంధించిన అంశాలు ఉంటాయని యాజమాన్యాలకు తెలపాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూలు యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ..సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పాఠశాల యాజమాన్యులతో చర్చించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కిషోర్, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని డాక్టర్ అర్చన పేర్కొన్నారుప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జెడ్పిహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఎన్ సీ డీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ అర్చన , సైకియాట్రిస్ట్ డాక్టర్ డింపుల్ హాజరై విద్యార్థులు అందరూ ఒత్తిడి లేకుండా చదువుకోవాలని మానసికంగా సంసిద్ధంగా ఉండాలని, చెడు అలవాట్లు దరికి చేరకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణం వివిధ వార్డులలో టీ యు ఫ్ ఐ డీ సి, జనరల్ ఫండ్ తో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ పనులు వర్షాల వల్ల పనులు నిలిచిపోయాయి అట్టి పనులు రేపటి నుండి యదావిధిగా ప్రారంభించాలిప్రజలకు అత్యవసరం ఉన్న చోట పనులు త్వరిత గతిన ప్రారంభించాలీ.పలు సమస్యలు,వివిధ కారణాలతో నిలిచిపోయిన కొన్ని పనులు వేరే వార్డులకు,వార్డులో ఇతర ప్రాంతాలకు మార్చాలని అన్నారు.నాణ్యతతో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,పూర్తి అయిన పనులకు త్వరిత గతిన బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డి ఈ లు ఆనంద్ వరుణ్ ఎ ఈ లు శరన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసిన నూతనంగా ఎన్నికైన రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెట్ట మల్లికార్జున్, కార్యదర్శి కంటె అంజయ్య,ఫైనాన్స్ సెక్రటరీ వేల్పుల ప్రతాప్,అసోసియేట్ అధ్యక్షులు వైద్య బాలమురళి కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ సి. గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ మహిళ మంచికట్ల శారద, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓరుగంటి ప్రభాకర్ రావు,జాయింట్ సెక్రెటరీ గుండేటి రవీందర్,పబ్లిసిటీ సెక్రటరీ టి. నరసింహా స్వామి,జిల్లా కౌన్సిలర్ 1 ఎ విఠలయ్య,జిల్లా కౌన్సిలర్ 2 పి. చిన్న రాజయ్య,జిల్లా కౌన్సిలర్ 3 గా సంగని చంద్ర శేఖర్, సిరిగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి జిపిఎఫ్ దరఖాస్తులు స్వీకరించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



జిల్లాలో గత నెల రోజులుగా జిల్లా పరిషత్ లో ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ మరియు లోన్లు ఫైనల్ సెటిల్మెంట్స్ తదితర దరఖాస్తులను స్వీకరించడం లేదని వెంటనే సంబంధిత అధికారులు ఉపాధ్యాయుల దరఖాస్తులు తీసుకొని నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు కోరారు ఈ మేరకు జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా జగిత్యాల జిల్లాలో దరఖాస్తులు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు ఫలితంగా జిల్లాలోని ఉపాధ్యాయులు తాము దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు విత్ డ్రా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు..

## వీధికుక్కల బెడద తప్పించాలి

**మాజీ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ రఘు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో కుక్కలు పెడదాం తొలగించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ రఘు మంగళవారం లేఖ రాశారు. ప్రతి వార్డులో చాల కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలకు, పెద్దలకు భయాందోళనకు గురి చేస్తున్నాయని పెర్కొన్నారు. ఈ మద్య కాలంలో రేబిస్ వ్యాధి సోకి చాల మంది చనిపోతున్నది మనం చూడటం జరుగుతుంది, ఈ చలికాలం వాటికి పిచ్చి పట్టినట్లు ఏమీ చేస్తాయో వాటికే తెలియదు. కావున ప్రజల



ఆరోగ్య దృష్ట్యా ప్రతి వార్డులతో తిరుగు తూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటి ని పట్టణానికి దూరంగా వదిలి పెట్టాలని కోరారు. పభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి కుక్కలను నిర్మూలించాలని కోరారు.

## కల్వర్టు పై నుంచి కారు బోల్తా..

### హోంగార్డుకు గాయాలు..

### ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..

### తప్పిన పెను ప్రమాదం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల పరిధిలోని వెల్ది గ్రామంలో కల్వర్టు పైనుంచి కారు బోల్తా పడిన ఘటనలో నసుమాల వెంకటేశ్వర్లు అనే హోంగార్డుకు గాయాలైనట్లు మంగళవారం స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన నసుమాల వెంకటేశ్వర్లు జగిత్యాల జిల్లా, మల్యాల మండల పోలీస్ స్టేషన్ హోంగార్డు గా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు అంజన్న దేవాలయంలో విధులు ముగించుకొని తన కారులో డ్రైవింగ్ చేసుకుంటూ మానకొండూరు నుండి వెల్దికి వెళ్తుండగా గ్రామ సరిహద్దులో గల ప్రధాన రహదారిపై ఉన్న కల్వ ర్టు పై ఎదురుగా వస్తున్న లారీకి సైడ్ ఇవ్వగా కారు కల్వర్టు పై నుండి కింద పడి బోల్తా పడింది. ఈ ఘటనలో హోంగార్డ్ వెంకటేశ్వర్లు కు గాయాలతో బయటపడ్డారు. స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని బోల్తాపడ్డ కారును జెసిబి ద్వారా బయటకు తీశారు.





కారులో ఒక్కరే ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు గుంతలుగా ఉండడంతో రోజుకో ప్రమాదం జరుగుతూనే ఉందన్నారు. వెల్ది గ్రామ సరిహద్దులోనే కల్వర్టు పై కంకర రాళ్లు పోయడంతో ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు గ్రామస్తులు ఆర్ అండ్ బి అధికారులకు తెలిపిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఈరోజు రోడ్డు ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రహదారిపై ఉన్న కంకర టైర్ డెక్స్ లో ఇరుక్కొని పోవడం వలనే స్టీరింగ్ ఎటు తిరగలేని పరిస్థితుల్లో కారు కల్వర్టు నుండి కిందికి దూసుకెళ్లి కారు బోల్తా పడింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీడీవో వి.వి వరలక్ష్మి

మానకొండూర్, ప్రభాతవార్త:

సిపిఆర్ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మానకొండూరు మండలం ఎంపీడీవో వి.వి వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయా సిబ్బందికి సిపిఆర్ పై మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... సిపిఆర్ చేయడం ద్వారా కార్డియాక్ సమస్యల తో వచ్చే మరణాలను అదుపు చేయవచ్చన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. డాక్టర్ సాయి ప్రసాద్ సిపిఆర్ పై ఉద్యోగ సిబ్బందికి అవగాహన కల్పించారు. డాక్టర్ సల్మాన్, సిహెచ్ఓ రాజు నాయక్, సూపర్వైజర్ జుబేర్ హాజీ బాబా, ఎల్డి మునిందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## చిగురుమామిడి ఎంపీడీఓ సస్పెండ్, ఎంపీవో డిప్యూటేషన్

### అధికార పార్టీ నేతలు వర్గాన్ని పెంచి పోషిస్తున్న వైనం

### మండల పరిషత్ లో కొనసాగుతున్న గందరగోళం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల పరిషత్ లో ఒక్కో రోజు ఒక్కో సమస్య, ఒకటి తీరకుండానే మరొక సమస్య ఉత్పన్నం. అధికారుల్లో, ఉద్యోగుల్లో, సిబ్బంది లో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. అధికారి మాట పెడచెవిన పెట్టడం, ఇష్టారాజ్యాంగా వ్యవహరించడం, స్పష్టంగా రెండు వర్గాలు పెంచి పోషించిన తీరు చూస్తే అర్థం అవుతుంది మండల పరిషత్ దారేటు వెళ్తుంది అని. రెండు భాగాలుగా విడి పోయిన తర్వాత సమస్యలు మరింతగా ఎక్కువ అయ్యాయి. అధికారి వేదిస్తున్నాడు అని కలెక్టర్ వరకు వెళ్లిన ఫిర్యాదు అనంతరం అడ్మినిస్ట్రేషన్ సహకారం మరింతగా దూరం కాసాగింది. రెండు వర్గాల్లో గ్యాప్ మరింతగా పెరగసాగింది. ఒకరి మీద మరొకరు పరస్పరం తప్పులు వెదుక్కోవడం పోటీగా పెట్టుకున్నారు. జిల్లా స్థాయి లో అధికారులను సైతం ఎవరికి వారికే దగ్గర అనుకుంటూ స్వంత గొప్పలకు పోయారు. ఇక మొన్నటి స్థానిక ఎన్నికలకు సంబందించి వార్డు సభ్యుల రిజర్వేషన్ ప్రక్రియ లో రెండు గ్రామాల్లో జాబితా సిద్ధం చేసే క్రమంలో తప్పులు దొర్లాయని, తిరిగి మళ్ళీ సరిచేసి పంపించడం నిర్లక్ష్యం గా భావించిన కలెక్టర్ ఎంపీడీఓ ను సస్పెండ్ చెయ్యడం జరిగింది. వీరితో బాటుగా ఇదే సమయంలో ఎంపీవో ను కూడా డిప్యుటేషన్ బదిలీ రంగం సిద్ధం చేయటం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇదే సమయంలో డిప్యుటేషన్ ఓవైపు, మండల పరిషత్ లో ఏ అధికారి ఉన్నాడు, బదిలీ అయిందెవరు తెలుసుకోవడం మండల ప్రజలకు కష్టంగా మారిందని ప్రభాత వార్త ద్వారా వాపోతున్నారు. విధుల్లో అలసత్వం వహించిన ఎంపీడీఓ ను మాత్రం కలెక్టర్ సస్పెండ్ చెయ్యటం, అధికారి వేధింపులు అని కార్యదర్శులు కలెక్టర్ కు ఫిర్యాదు చెయ్యటం, ఎంపీవో ను సైతం డిప్యుటేషన్ బదిలీ చెయ్యడం వంటి ఘటనలు మండల పరిషత్ లో చోటు చేసుకున్న పరిణామాలు. మండలానికి ఒక ఎంపీపీ, జడ్పీటీసీ, గ్రామాల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు లేకపోవడం, అధికారులే ప్రత్యేక పాలన అధికారులుగా ఏండ్ల తరబడి ఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో ఇలాంటి సమస్యలే ఉత్పన్నం అవుతాయని చిగురుమామిడి మండల ప్రజలు అంటున్నారు. ఇక మండలం లో అధికార పార్టీ నేతలు అధికారులను పంచుకుంటున్నారు. మాట వింటే ఉంచుతున్నారు, లేదంటే బదిలీలు చేయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యదర్శులు చెప్పిందే వేదం, తమ మాట వినకపోతే ఫైల్ మూవ్ కావడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా అవుతున్నారని ఆయా గ్రామాల గ్రామస్థులు అనడం గమనార్హం.

## పారమితలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ , బాలాజీ, కవిత లు స్కౌట్ గైడ్స్ లకు స్కార్ఫ్, బ్యాడ్జను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ అని తెలిపారు. సమాజ సేవ కొరకు "సిద్ధంగా ఉంటాము" అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ ,రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని తెలిపారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు..

మానకొండూర్: ప్రభాతవార్త:

మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామస్తులు మంగళవారం హైవే నిర్మాణ కంపెనీ టిప్పర్లను అడ్డుకున్నారు. హన్మకొండ, జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణం చేస్తున్న కంపెనీ టిప్పర్లను అడ్డుకుని ఆందోళన నిర్వహించారు. హైవే రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్య కారణంగా గ్రామంలో దుమ్ము లేస్తుందని, రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పనులు చేసే సమయంలో దుమ్ము లేవకుండా నీళ్లు కొట్టడం లేదని, దుమ్ము ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రోడ్డు కంపెనీకి చెందిన సుమారు 15 టిప్పర్లను అరగంట పాటు ఆపారు. కంపెనీ సూపర్ వైజర్ గట్టుదుద్దెనపల్లికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడాడు. రోడ్డుపై దుమ్ము లేవకుండా నీళ్లు కొడుతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# కరీంనగర్ వార్త

## అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన సదస్సు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం బావుపేట గ్రామంలో కరీంనగర్ రూరల్ ఏసిపి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఇందులో భాగంగా మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు,



మహిళలపై జరిగే అకృత్యాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర అసాంఘిక కార్యకలాపాల పై వివరించడం జరిగింది. ఎవరైతే నేరాలకు పాల్పడతారో వారి పైన చట్టపరమైన కఠిన చర్యలతో పాటు వారి యొక్క పేరుపైన షీట్స్ కూడా ఓపెన్ చేసి నిరంతరం పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు యొక్క ఆవశ్యకత అనేది నేరాలలో ఎంత ప్రాముఖ్యత ఉందో, వాటి ఏర్పాటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు కరీంనగర్ రూరల్ ఏసిపి విజయకుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ కబడ్డీ పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 కబడ్డీ బాలబాలికల సెలెక్షన్ కం టోర్నమెంట్ పోటీలు మంగళవారం జరిగాయి. జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా యువజన క్రీడాధికారి సురేష్, ఎంఇఒ సురేందర్ కుమార్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె.లక్ష్మణ్ ప్రారంభించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పెటా ప్రెసిడెంట్, సెక్రటరీ వేల్పుల సురేందర్, దాసరి రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు తుల శోభారాణి, మాజీ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి కన్వీనర్ శైలజ, కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు కిష్టయ్య, తోట శంకర్, శ్రీధర్, ఫసీయుద్దీన్, భాస్కర్ తదితరులున్నారు.






## ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే.. ఇంటిల్లి పాది మహాఆరోగ్యంగా ఉంటారు..
## ఏసిపి మాధవి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసోత్స వాలలో భాగంగా ముఖ్య అతిథులుగా ఆర్డివో రమేష్ బాబు, హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ (ఎసిపి) వి మాధవి, బిద్యుఛ సరస్వతి, మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య, ఎడిఎంసి మల్లీశ్వరిలు హాజరైయ్యారు. ఈ పోషణమాసోత్స వాలు సెప్టెంబర్ 17న ప్రారంభమై, ఆక్టోబర్ 16వరకు జరుగుతున్నాయని సిడిపివో సుగుణ వెల్లడించారు. ఈ సందర్బంగా ఎసిపి వి మాధవి మాట్లాడుతూ మహిళలు పిల్లలకు పోషణ ప్రాముఖ్యతను ఆరోగ్యంగా యొక్క ప్రాముఖ్యతను ఐసిడిఎస్ సిబ్బంది ప్రతి కుటుంబంలో తెలియజేయాలని ఆమె అన్నారు. ఏ కుటుంబంలోనైన ఆ ఇంటి ఇల్లాలు మహిళ ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు, భర్త కుటుంబ సభ్యులు అందరూ మంచి ఆరోగ్యం కలిగిఉంటారని, రోగాన బారిన పడరని ఆమె అన్నారు. మనం తినే ఆహారంలోని పోషకాల గురించి ప్రోటిన్స్, విటమిన్స్, మినరల్స్ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఇల్లాలు తెలుసుకోవల్సి న అవసరం ఉందన్నారు. ఇటీవల ఐసిఆర్ విడుదల చేసిన రిపోర్టులో తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ శాతం కుటుంబాలు 67శాతం రైస్ (వరిఅన్నాన్ని) మాత్రమే ఆహారంగా తీసుకుంటున్నారని దీని వల్ల కేవలం కార్బోహైడ్రేట్స్ మాత్రమే అందుతాయని వీటితో పాటు ప్రోటిన్స్ విటమిన్స్ కొవ్వు పదార్థాలు విధిగా తీసుకోవాలని ఎసిపి మాధవి సూచించారు. అలాంటప్పుడే శరీరంలో సమతుల్యం సమభాగాలతో కూడుకున్న ఆహారం తీసుకున్నప్పుడే మానవ శరీరానికి అన్ని విటమిన్స్ అంది మనిషి ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాధ్యులైన ప్రతి కుటుంబానికి అందే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది విధిగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని అప్పుడే ప్రభుత్వం అందజేసిన పౌష్టికాహారం ప్రజలకు అందుతుందని ఆమె విజ్ఞప్తి చేసారు. ఆర్డివో రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి మనిషి పౌష్టికాహారం అంటే డబ్బుతో కూడుకున్న పనికాదని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉన్న చిరుధాన్యాలు ఆకుకూరలు, పప్పులు వీటిలో మంచి పోషకాలు ఉంటాయని, ఇలాంటి ఆహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి కుటుంబంలో మహిళల ఆరోగ్యం అతి ముఖ్యమని రమేష్‌బాబు అన్నారు. సిడిపివో సుగుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, దానికి సిబ్బంది అందరూ కృషి చేస్తున్నారని సుగుణ వివరించారు. ప్రతినిత్యం ప్రతి వ్యక్తి కావల్సి న పౌష్టికాహారాన్ని తృణ ధాన్యాలు, పప్పు దినుసులు ఇతర ఆహార పదర్థాలను స్టాల్‌గా ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపివో ప్రవలిక, మెడికల్ సూపరిండెంట్ నారాయణ, డాక్టర్ మౌనిక, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశవర్కర్లు, మెడికల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో.. రూట్ మార్చ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

భారతదేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ నేతలు, సభ్యులు శిశుమందిర్ నుండి మేళా బాజా భజంత్రిలతో రూట్ మార్చ్ చేస్తూ పట్టణ పురవీదుల గుండా స్వయం సేవక్‌లు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కండ కార్యవాహ్ దాసరి రవీందర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ రాజేశ్వరయ్య, ప్రధానవక్త దేవుని మురళితో పాటు 200మంది స్వయం సేవక్‌లు పట్టణ పురవీదుల్లో నిర్వహించిన కవాత్ పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. అడుగడుగున సంఘ్ పరివార్ స్వయం సేవకులకు పట్టణ మహిళలు మంగళహారతులు, పుష్పాలు చల్లుతూ వారికి స్వాగతం పలికారు. దేశంలో హిందూ ధర్మ స్థాపనకై పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని దేశంలో రక్షణ కవచంగా హిందూ ధర్మాన్ని కాపాడుతుందని పలువురు వక్తలు వాపోయారు. ఈ కార్యక్రమంలో సంఘ్ పరివార్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, కంకణాల సురేందర్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, సామాల ప్రతాప్‌రెడ్డిలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల దుర్వినియోగం పై విద్యార్థులకు అవగాహన

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ స్కూల్, కేరళ పాఠశాలలో మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ సైకియాట్రిస్ట్, పల్లె దవఖాన డాక్టర్ అరుణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ కూచనపల్లి, పల్లె దవఖాన డాక్టర్ అరుణ్ కుమార్ ప్రహసిత్ లు మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు ఎక్కువగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఒక ప్రణాళిక బద్ధంగా సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని, నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చుట్ట, బీడీ, సిగరెట్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి గర్ల్స్ ప్రిన్సిపాల్ సౌజన్య, కేరళ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్, హెచ్ఈఒ రవీందర్, సోషల్ వర్కర్ నరేష్, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అనుచిత వ్యాక్యాలు చేసిన వారిపై ఫిర్యాదు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక పోలీస్ స్టేషన్ లో మంగళవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బిజెపి పార్టీ నేతలైనా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, కరుణాకర్, ముత్యం రావు, పెద్ది మల్లారెడ్డి, కంకణాల రామారెడ్డి, సురేందర్ రెడ్డి, రెడ్డి తిరుపతి రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్ తో పాటు తదితరులు మీడియా, వాట్సప్ గ్రూప్ లలో అనుచిత వ్యాక్యాలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా ప్రవర్తించినందున పై అందరి చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నేతలు నీల కుమార స్వామి, తాళ్ళపల్లి మహేష్, వోరేం భానుచందర్, రాయిశెట్టి సంపత్, వోరేం క్రాంతి, యాసిన్, చైతన్య, బిక్ష పతి, గొడుగు రాజు, గెల్లు కుమార్ లు చర్యలు తీసుకోవాలని సోమవారం ఫిర్యాదు చేశారు.



## సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి-- డాక్టర్ వరుణ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం మంగళవారం వావిలాల గ్రామంలోని రైతు వేదికలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల పరిధిలోని ఉద్యోగులు, ఐసిడిఎస్ శాఖ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలకు, వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు లేదా ఇతర ఆకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, ఏఈఓ అర్చన, హెల్త్ సూపర్‌వైజర్ సదానందం లతో పాటు వివిధ విభాగాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి చేయూత

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్న నేటి తరుణంలో చిన్నతనంలో తమతో పాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృత్యువాత పడటంతో స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇల్లందకుంట మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన రామంచ సుక్కయ్య అనే యువకుడు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇల్లందకుంట హైస్కూల్ లో 1990-91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులంతా కలిసి మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో 15 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.



# సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ నూతన కమిటీ ఎన్నికయ్యింది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిఐటియు త్రై వార్షిక జనరల్ బాడీ సమావేశం డి. రాఘవరెడ్డి, సునీత అధ్యక్షతన ఎన్టీపీసీలోని సిఐటియు ఆఫీస్‌లో జరిగింది. గత మూడు సంవత్సరాలలో ఎన్టీపీసీ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు నిర్వహించిన కార్యక్రమాల ముసాయిదా నివేదికను కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి ప్రవేశపెట్టారు. అనంతరం దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. రానున్న మూడు సంవత్సరాల కోసం 18 మందితో నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ




కమిటీకి కన్వీనర్‌గా గీట్ల లక్ష్మారెడ్డి, కో కన్వీనర్‌గా తుంగపిండి మల్లేష్‌లను తిరిగి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15,16 తేదీలలో పెద్దపల్లిలో జరగనున్న సిఐటియు పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయడం కోసం అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, ఎండి.యాకూబ్, డి.రాఘవరెడ్డి, కె.రాజకుమార్, పి.సునీత, టి.లక్ష్మయ్య, తోట రవీందర్, కే.రాజయ్య, ఎన్.విజయ్, కే.రాధిక, కే.జ్యోతి, జి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు దొంకానా రవి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. దొంకాన రవిని జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్గఆ నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శంకర్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, సురేష్ గౌడ్, కందుల అశోక్ పటేల్, లలిత, చర్లపల్లి సురేష్, లలిత, పొల్లూరి స్వామి, మూల మల్లేశం, కేశవరెడ్డి, పుల్లూరి ప్రేమ్ సాగర్, గడ్డం లక్షి ్మ, భద్రయ్య తదితరులున్నారు.

## సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పెంచిన అద్దె తగ్గించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియా పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్, నూతనంగా పోతన కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో అద్దెను తగ్గించాలని ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ డిమాండ్ చేశారు. అద్దె పెంపు సరైంది కాదని, వెంటనే పెంచిన అద్దె రుసుం తగ్గించాలని, పాత అద్దె ప్రకారం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులపై దాడులు .

### . హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు, ప్రాతినిధ సంఘాలు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి కుమ్మక్కై కార్మికులపై దాడులు చేసున్నారని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. ఈ సంఘాలు కలిసి నల్ల చట్టాలను కార్మికులపై రుద్దుతున్నాయని మండిపడ్డారు.్క టింక్లయిన్ కాలనీ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏళ్లుగా పోరాటం చేసి తొలగించిన చట్టాలను మళ్ళీ కార్మికులపై రుద్దడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మికుల కష్టార్జితంతో కట్టిన కమ్యూనిటీ హాల్‌కు 25,000 రూపాయల అద్దె ఏ ప్రాతిపదికన పెంచారో యాజమాన్యమే చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే దశల వారి ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టి.సారయ్య, దావు రమేష్, రత్నాకర్ రెడ్డి, నర్సయ్య, రవి, పాషా, సందీప్, నవీన్, సంపత్ తదితరులున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఆటో సమస్యలపై వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆటో కార్మికుల సమస్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు ఆటో జెఎసి రాష్ట్ర కమిటీ నాయకులు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న రైల్వే స్టేషన్లలో ఆటోలకు ఉచితంగా పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల మేరకు ఆటో సంక్షేమ బోర్డు, సంవత్సరానికి కాకుండా నెల నెలకు రూ.12వేలు, ఆతహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, రూ. 8వేలు ఉన్న ఇన్సూరెన్స్‌ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని, ఆటో బీమా ఏర్పాటు చేసి చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.5 లక్షలు బీమా వచ్చే విధంగా సదుపాయాలు కల్పిచాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో జెఎసి రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్, చైర్మన్ గాజుల ముఖేష్, రాష్ట్ర నాయకులు నీలారపు రవి, జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, తాండూరు మండల అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ తదితరులున్నారు.

## గుండె ఆగిన వ్యక్తి సిపిఆర్‌తో పునర్జీవం కల్పించవచ్చు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఆర్ చేయడంతో గుండె ఆగిన వ్యక్తికి పునర్జీవనం కల్పించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అన్నారు. గోదావరిఖనిలోని కాకతీయ జూనియర్ కాలేజ్‌లో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్)పై మంగళవారం అవగాహన నిర్వహించారు. సిపిఆర్ చేసే విధానంపై డెమానిస్ట్రేషన్ చేసి చూపించారు. తదనంతరం ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ మాట్లాడుతూ ఆకస్మి కంగా గుండె ఆగిపోయిన వ్యక్తిని గమనించిన వెంటనే శ్వాస కొనసాగుతున్నదా లేదా పరిశీలించాలని, వెంటనే 108కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయాలని సూచించారు. సిపిఆర్ సాధారణ పౌరులు కూడా నేర్చుకొని, అవసరమైన సమయంలో ప్రాణాలు కాపాడగలిగే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సి పల్, అధ్యాపకులు, ఎన్‌సిడి సిబ్బంది ఎ.మధుసూదన్, విద్యార్థులున్నారు.

## కొత్తపల్లిలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కొత్తపల్లి గ్రామంలో ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్తాఫ్ జానయ్య మాట్లాడారు. పామ్ ఆయిల్ పంట విస్తీర్ణం పెంచాలని, ఉద్యానవన పంటలు సాగు విస్తీర్ణం పెంచుకోవాలని, ప్రతి ఆరు నెలలకు ప్రతి పంట రైతు కపాస్ యాప్ వినియోగించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు. వరి మొక్క జొన్న, ప్రతి అపరాల కొనుగోలు కేంద్రాలపై, పశువులలో గాలికుంటు వ్యాధి గురించి నివారణ ఉపాయల గురించి క్షుణ్ణంగా వివరించారు.

## బంగారం వ్యాపారులకు అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బంగారం వ్యాపారులు, స్వర్ణకారులు, బెంగాలి వర్కర్లకు గోదావరిఖని అశోక్ నగర్‌లోని ఎంఆర్‌కే బాంకెట్ హాల్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ బంగారం వ్యాపారులకు, స్వర్ణకారులకు జాగ్రత్తలపై సలహాలు, సూచనలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వృత్తి కొనసాగిస్తున్న వారి, వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బులియన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ రవీంద్ర చారి, కోశాధికారి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడిపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు సునీల్ యాదవ్, రాకేష్, విలాస్ జాదవ్, హనుమాన్ జాదవ్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, కోశాధికారి శ్రీధరాచారి, విజయగిరి సదానందం, గాలిపల్లి రమేష్, ఉపేంద్రచారి, తిప్పర్తి శివ తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:




రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 మంది పట్టుబడ్డారు. వీరిని మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో 24 మందికి మొత్తం రూ.48వేల జరిమానా విధించారని, ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవ సారి పట్టుబడగా అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

## నూతన డిజిపిని కలిసిన కోలేటి

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతన డిజిపి శివధర్ రెడ్డిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా డిజిపి నియమితులైన శివధర్ రెడ్డికి కోలేటి దామోదర్ శాలువా కప్పి, మొక్క అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని పూసాల అరెపల్లె కు చెందిన బావు కొమురయ్య(75) అనే వృద్ధుడు ఎస్ బి ఐ బ్యాంకు లో డబ్బులు తీసుకొని పూసాల లోని ఇంటికి బయలుదేరుతున్న క్రమంలో రాజీవ్ రహదారి దాటుతుండగా కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొని కొమురయ్య మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## కార్యకర్తల అభిప్రాయంతోనే డిసిసి అధ్యక్షుడి నియామకం

### ఏఐసీసీ అబ్జర్వర్ మన్య శ్రీనివాస్

**గంగాధర, ప్రభాత వార్త:** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుని నియామకం పూర్తిగా కార్యకర్తల అభిప్రాయాన్ని ఆధారంగా చేపడతామని అ ఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అబ్జర్వర్ మన్య శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం గంగాధర మండలం మధురానగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరించి, పార్టీ అధిష్టానానికి పంపుతామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పీసీసీ అబ్జర్వర్ ఆత్రం సుగుణ,



డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జవ్వాజి హరీష్, పురుమల్ల మనోహర్, వన్నెల రమణారెడ్డి పాల్గొన్నారు.

## పోషణ మాసం - పౌష్టికాహారమే ఆరోగ్యానికి మూలాధారం

కట్టంగూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త,

పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలమని, సమతుల ఆహారం ద్వారా సుస్థిర ఆరోగ్యం, సుభిక్ష జీవితం సాధ్యమని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో పోషణ మాసాన్ని నిర్వహించడం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మంగళవారం కట్టంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'పోషణ అవగాహన – ఆరోగ్య పరీక్షలు – బాల్య వివాహాల నిర్మూలన' కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధి కారి అంబటి అంజయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తైన పిల్లలు, తల్లుల ఆరోగ్య పరిరక్షణకు పోషణ అభియాన్ ఒక మహత్తర కార్యక్రమం. విద్యార్థులు పౌష్టికాహారాన్ని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితానికి బాట వేయాలని అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐసిడీఎస్ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పౌష్టిక ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద నకిరేకల్ వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య



పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు శారద రాణి, పద్మావతి, ఆశ్రిత సంస్థ ప్రతినిధి రూసీ, డాక్టర్ కే. ప్రియాంక, డాక్టర్ ఎం. రామ్‌రెడ్డి, ఫార్మసిస్ట్ కే. విజయ్‌కుమార్, ఏఎన్ ఎం ఉదయ, అంగన్‌వాడీ టీచర్లు జి. పద్మ, భిక్షమమ్మ, ఎన్. చంద్రకళ, ఎం. మంగమ్మ, ఆర్. లలిత కుమారి, కే. సైదమ్మ, సిహెచ్. శోభారాణి, బి. సంధ్య, సిహెచ్. వాణి, హసీనా తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బాల్య వివాహాల నిరోధం, పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు ఐసిడీఎస్ శాఖ తరపున బహుమతులు ప్రదానం చేశారు.

## రైతులు అధిక దిగుబడిని సాధించాలి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త,





రైతులు నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వేరుశనగ విత్తనాల ను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచించారు. మంగళవారం మండలం లోని ఐటిపాముల గ్రామంలో రైతు వేదికలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి ప్రోత్సాహక పథకంలో భాగంగా రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ వేరుశెనగ విత్తనాలను తీసుకొని సాగుచేస్తున్న రైతులు వ్యవసాయ శాఖ వారి సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, నకిరేకల్ ఏడిఏ ఎండి జానీమియా, మండల తహసీల్దార్ పుష్పలత, మండల వ్యవసాయ అధికారి వై. గిరిప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఎర్ర పెద్దరాములు, వెంకట్ రెడ్డి, మహేశ్వరం నగేష్, ఐటిపాముల మాజీ సర్పంచ్ బెజవాడ సరోజన సైదులు, మాజీ ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, ఏఈఓ లు రమణ, పరశురాం, నవీన్ ఉన్నారు.

## ప్రజాధనం పారదర్శకంగా వినియోగించాలి

### నిధుల దుర్వినియోగంపై కలెక్టర్కు ఫిర్యాదు

### గ్రామంలో అధికారుల విచారణ

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14** యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిధులు దుర్వినియోగం జరిగిందని ఇటీవల బిఆర్ఎస్ నాయకులు వాడపల్లి నవీన్ జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా డీఎల్పిఓ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం గ్రామానికి విచారణకు విచ్చేశారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, "గ్రామంలో చేయని పనులను చేసినట్లుగా ఎంబీలు సృష్టించి చెక్కులు జారీ చేశారు. ప్రజా ధనం దుర్వినియోగం జరిగినందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేస్తున్నాం. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సంబంధిత రికార్డులను వెంటనే సీజ్ చేసి సమగ్ర విచారణ జరపాలి. లేకపోతే ఆందోళన పెద్ద ఎత్తున కొనసాగుతుంది" అని అన్నారు. విచారణ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. ప్రజా ధనం పారదర్శకంగా వినియోగించాలనే డిమాండ్‌ను ప్రజలు వ్యక్తం చేశారు.

# చొప్పదండి వార్త

## కారు బోల్తా పడి కొండగట్టు హోంగార్డుకు గాయాలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు అంజన్న ఆలయం లో విధులు నిర్వహిస్తున్న మల్యాల పోలీస్ స్టేషన్ కు చెందిన నసుమాల వెంకటేష్ కు మంగళవారం పెను ప్రమాదం లో బయటపడ్డారు, వెంకటేష్ కొండగట్టు ఆలయం లో హోంగార్డు విధులు ముగించుకొని తన స్వగ్రామం మాన కొండూరు మండలం వెళ్లి కి తన కారులో డ్రైవింగ్ చేస్తూ వెళుతుండగా, గ్రామ సమీపంలోని ప్రధాన రోడ్డులోని కల్వర్టు వద్ద లారీని తప్పించబోయి అదుపుతప్పి కల్వర్టు కింద కారు బోల్తాపడడంతో ప్రమాదం జరిగిందని తెలిసింది, ఈ సంఘటనలో హోంగార్డ్ వెంకటేష్ గాయాలతో బయటపడగా స్థానికులు గుర్తించి ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు, కారునడుపుతున్న వెంకటేష్ ఒక్కరే అందులో ఉండడంవల్ల పెను ప్రమాదం నుంచి బయట పడ్డట్లు తెలిసింది,

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల సందడి

మల్యాల ,ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండపైకి చేరుకోవడంతో పార్కింగ్ వద్ద వాహనాల రద్దీ నెలకొనగా, శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు, మంగళవారం శ్రీ స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు తమ కోరికలు నెరవేరాలని శ్రీ స్వామివారినీ దర్శించుకున్నారు, అంతేకాకుండా పలువురు భక్తులు ముడుపులు కట్టడంతో పాటుగా శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు, ఉదయం నుండే పెద్ద సంఖ్యలో భక్తుల వాహనాలు కొండపైకి చేరుకోవడంతో ఇటు వాహనాల రద్దీ అటు భక్తుల రద్దీతో కొండగట్టు ఆలయం పరిసరాలన్నీ సందడిగా మారింది, కొండపైకి భారీగా చేరుకున్న వాహనాలను మల్యాల ఏఎస్ఐ కొండగట్టు అవుట్ పోస్ట్ ఇన్చార్జి చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించారు, అంతేకాకుండా భక్తుల కు అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పరిరక్షి ంచారు



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
## రక్తహీనతపై బాలికలకు అవగాహన సదస్సు

చందుర్తి అక్టోబరు14: ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, అలాగే రక్తహీనత సమస్యను అధిగమించవచ్చని వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ రక్తహీనత రాకుండా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్



సూపర్వైజర్ టి శంకరమ్మ, కేజీబీవీఎస్ఓ కల్పన, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు భూ జ్యోతి, అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులను దూషించి వారిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి అక్టోబరు14 : ప్రభాతవార్త

బీడీ కార్మికుల పట్టా భూమిలోకి వచ్చి బీడీ కార్మికులను దూషించి, దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని చందుర్తి మండల కేంద్రానికి చెందిన బీడీ కార్మికులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 504 లో ఎకరం 20 గుంటల భూమి 30 మంది బీడీ కార్మికులు ఇండ్ల స్థలాలు కలిగి ఉన్నామన్నారు. గతంలో భూమి ఆక్రమనకు గురికాగా అప్పటి అదనపు కలెక్టర్ గా పని చేసిన యాస్మిన్ భాష స్థలం వద్దకు వచ్చి పరిశీలించి పట్టాలిచ్చారన్నారు. అయినను కొందరు వ్యక్తులు భూమి వద్దకు వెళ్లగా దూషించి, దాడికి యత్నిస్తున్నారని వారిపై చట్టరీత్య



తీసుకోవాలని కోరారు. అలాగే తమకు న్యాయం చేయాలని ఉప తాసిల్దార్ శ్రీలతకు కూడా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో బీడీ కార్మికులు దేవేంద్ర, జమున, అమృత, విమల, గంగవ్వ, లచ్చవ్వ, శాంతవ్వ, పద్మ, అరుణ, ప్రమీల, కళావతి, పద్మ తదితరులు ఉన్నారు.

# రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకం

చందుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త



రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు దర్శనాలను, ఏకాంత సేవలు, అర్జిత సేవలను భక్తులకు భీమన్న ఆలయంలోకి మార్చడం పట్ల బిజెపి వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళనను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనలను ప్రభుత్వం తీసుకొని హిందువుల మ నోభావాలను దెబ్బ తినకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్న మన్నారు. అభివృద్ధికి బిజెపి ఎప్పుడూ ఆటంకం కాదన్నారు. భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే బిజెపి వ్యతిరేకిస్తుందన్నారు. రాజన్న ఆలయంలో దర్శనలను కల్పించడం పట్ల బిజెపి నాయకులు ప్రభుత్వాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పెరుకగంగరాజు, మర్రి మల్లేశం నాయకులు గడిగొప్పుల జీవన్, కొక్కుల నరేష్, రాజశేఖర్, చింతకుంట సాగర్, సిరికొండ తిరుపతి, కుసుంబలింగారావు పెరుక రంజిత్, బోరుగయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న భీమన్న క్లారిటీ ఏది

- అయోమయంలో రాజన్న భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ.76 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టింది. ఆలయాన్ని విస్తరించే క్రమంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా భీమన్న ఆలయంలో దర్శనాలకు ఏర్పాట్లను చేశారు. పనులు పూర్తికానప్పటికీ స్వామివారి అర్జిత సేవలను భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నారు. కల్యాణాలు, కోడె మొక్కులు, అభిషేకాల పూజలు జరుగుతున్నాయి. ఆలయం మూసివేస్తారన్న ప్రచారంతో ఆషాడ మాసంలోనే భక్తుల అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆషాడ మాసంలో భక్తుల రద్దీ ఆదాయం శ్రావణమాసంలో కనపించలేదు. దసరా తర్వాత ప్రధాన ఆలయంలో దర్శనాలను నిలిపివేసి భీమన్న ఆలయంలో దర్శనాలు జరుగుతాయని ప్రభుత్వం, అధికారులు తెలిపినప్పటికీ పనులు వేగంగా జరుగుతున్న పూర్తి కావడానికి మరింత సమయం పట్టేలా ఉంది. దర్శనాలు నిలిపివేయవద్దని ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ప్రభుత్వ దిష్టిబొమ్మలను ఆలయం ముందు దహనాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన ఆలయంలో దర్శనాలను ఆపేస్తే ఆందోళనలు చేస్తామని ఓ వైపు హెచ్చరిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆందోళనకు అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ఆలయాన్ని ఎలా మూసివేస్తారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి రెండు రోజుల డెడ్లైన్ విధించారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి ప్రధాన ఆలయంలో పూజలు యథావిధిగా కొనసాగుతాయని సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం ఒకవైపు, ప్రతిపక్ష పార్టీలు మరోవైపు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇంకో వైపు రాజన్న భక్తులను ఆయోమయానికి గురి చేస్తున్నాయి. పూర్తి స్థాయి క్లారిటీ ఇప్పటి వరకు లేకపోవడంతో దర్శనాలు రాజన్న ఆలయంలోనా లేదా భీమన్న ఆలయంలో కొనసాగుతాయ అనే సందిగ్ధత అయితే భక్తుల్లో నెలకొంది. మరోవైపు ఆలయ అధికారులు ఈనెల 20 వరకు భీమన్న ఆలయంలో పనులు పూర్తి చేసి రాజన్న ఆలయంలో పనులు చేపట్టి పూర్తిగా భీమేశ్వర ఆలయంలోనే దర్శనాలను కొనసాగించాలనే ఆలోచనకు వచ్చినట్లుగా తెలుస్తోంది. రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తే భారీ యంత్రాలతో పనులు జరుగుతాయి కాబట్టి దర్శనాలు కొనసాగిస్తే ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తూనే ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు రాజన్న ఆలయంలో దర్శనాలు ఎప్పటి వరకు కొనసాగుతాయి, భీమేశ్వర ఆలయంలో ఎప్పుడు ప్రారంభమవుతాయన్న క్లారిటీ లేదు.




# వేములవాడ వార్త

## రోడ్డు పక్కన స్తంభాలు ప్రయాణికులకు ఇబ్బందులు

ప్రభాతవార్త కొనరావుపేట



కొనరావుపేట మండలం మర్దన పేట నాగారం ప్రధాన రోడ్లో విద్యుత్ స్తంభాలు రోడ్డు పక్కనే వెయ్యడంతో రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది ఆదమర్చి నడిపిన స్తంభాలకు తగిలి ప్రమాదం జరగవచ్చని ప్రమాదం జరగకముందే స్తంభాలను రోడ్డుకు దూరంలో అమర్చాలని దీనికి తోడు రోడ్డు పక్కనే చెట్లు ఉండడంతో వాహనం ఎదురుగా వస్తున్న కనబడదని ఎన్ని మార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వెంటనేఈ విద్యుత్ స్తంభాలను రోడ్డుకు దూరంలో వేయాలని రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించాలని గ్రామస్తులు ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరారు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

చందుర్తి అక్టోబరు 14 ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున ఏఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కిష్టంపేట గ్రామంలో పోలీసులను చూసి ఇసుక ట్రాక్టర్ ను వదిలేసి పారిపోయిన కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సద్దుల, అలియాస్ పత్రి పవన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## సనుగుల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

చందుర్తి: అక్టోబర్ 14 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మంగళవారం తనిఖీ చేశారు, పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్ల ను పరిశీలించారు తదనంతరం తరగతులు పరిశీలించి విద్యార్థుల కనిష్ట విద్యా స్థాయిలను తెలుసుకున్నారు పిల్లలు అన్ని అంశాల్లో ముందున్నారని ఉపాధ్యాయులు తరగతులు బోధించేటపుడు టి ఎల్ ఎం వినియోగిస్తూ ప్రత్యక్ష బోధన చేస్తున్నారని పిల్లలను పరీక్షలకు కూడా సిదం చేయాలన్నారు, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఉపాధ్యాయులు మేకల పద్మ నాతరి నాగమణి, చింతల హరిప్రియా, నవ్య ఉన్నారు.

# న్యాయం కోసం రోడెక్కిన బాధితులు

### రెండు గంటలకు పైగా రాస్తారోకో
### నిలిచిపోయిన వాహనాలు

**మంథనిరూరల్ ప్రభాతవార్త:**
మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామ శివారులోని ఎల్ మడుగులో పడి మృతి చెందిన



గావిడి సూరి (సూర్యం ) మృత దేహంతో అతని కుటుంబ సభ్యులు న్యాయం కోసం దాదాపు



రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. స్థానిక పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు మృతిని బంధువులు కుటుంబ సభ్యులు పోస్టుమార్టం గదిలో ఉన్న సూర్యం మృతదేహాన్ని చూసిన అనంతరం అతని కుటుంబ సభ్యులు తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపైన బైఠాయించారు. తమ కుమారుడిని ఇంటి వద్ద నుండి తీసుకువెళ్లి గోదావరిలో పడి మరణించే విధంగా చేసిన వ్యక్తుల నుండి తమకు న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు . దాదాపు రెండు గంటలకు పైగా రాస్తారోకో చేయడంతో రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఎంత వారించినను బాధితులు



తగ్గకుండా ఆందోళన చేపట్టారు. పోలీసులు బాధితులతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చి ఆందోళన విరమింప చేశారు.

## పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యులు వారి బదులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం



వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తరగతి గదిలో నుంచి పిల్లలను బయటకు పంపిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ జాబితాను కలెక్టర్లు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, అక్కడ ఉన్న వసతులను సైతం పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఒయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు అనే కండిషన్ ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడం రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కును నివారించడమేనని దీనిని తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల రైల్వే స్టేషన్లో మెరుగైన వసతులు చేయాలని రైల్వే జీఎం కు వినతి

**ఓదెల, ప్రభాతవార్త:**
ఓదెల మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్ ప్రైవేటీకరణను రద్దు చేసి, దక్షి ణ మధ్య రైల్వే (ఖీ.ది.ళి) పరిధిలోనే కొనసాగించాలని రైల్వే జీఎంకు వినతి పత్రం అందజేశారు గ్రామ ప్రజలు, భక్తులు సౌకర్యం కల్పించాలని ఓదెల రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.59,23,099 ఆదాయం వచ్చినప్పటికీ ప్రాథమిక సౌకర్యాలు లేవు. స్టేషన్లో తాగునీరు, టాయిలెట్, షెడ్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భక్తులు రాష్ట్రంలో పెద్ద దేవాలయాల్లో ఒకటి పుణ్యక్షేత్రం అయిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి రోజూ వేలాది మంది భక్తులు రైళ్ల ద్వారా వచ్చిపోతున్నారు కాబట్టి కంప్యూటరైజ్ రిజర్వేషన్, సిగ్నల్ సిస్టం, లూప్ లైన్లు, ఫ్లై ఓవర్ నిర్మాణం, "అమృత్ భారత్ స్టేషన్" పథకంలో రూ.35 కోట్లతో అభివృద్ధి చేపట్టాలని కోరారు. అదనంగా, కరీంనగర్-తిరుపతి ( జంటఎక్స్‌ప్రెస్ 16031, 16032) రైళ్ల



ఓదెలలో ఆగేలా చూడాలని భక్తులకు ప్రజలకు సౌకర్యం ఉంటుందని తాటికొండ వెంకటేశ్వర్లు, తాటికొండ కృష్ణమా చారి, పిల్లి సతీష్ వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

## థింక్‌పేర్ షేర్ విధానంపై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
థింక్‌పేర్ షేర్ విధానంపై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఉపాధ్యాయులకు థింక్‌పేర్ షేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. థింక్‌పేర్ షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్ పేర్ షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం



కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలి

**ముత్తారం, ప్రభాతవార్త:**



సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముత్తారం అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా.. లేదా.. ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండిరచిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతుతోపాటు క్వింటాల్‌కు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచారని అన్నారు. మండలంలో సగం మంది రైతులకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని, ఈసారైనా రైతులకు చెల్లిస్తారా.. లేదా.. అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సన్న రకానికి మద్దతు ధరతోపాటు బోనస్ డబ్బులు వస్తాయనే ఆశతో కష్ట నష్టాలకు తట్టుకొని 90 శాతం రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తున్నారని, ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే సమయం పడుతుండడంతో ప్రభుత్వం నుంచి అన్నదాతలకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రైతులు ఈసారి సన్న రకానికి బోనస్ డబ్బులు ఇస్తారా.. ఇవ్వరని సందిగ్ధం నెలకొందని వారు ఆరోపించారు. సన్న రకం ధాన్యాన్ని పండిరచిన వారికి మద్దతు ధరతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం గతంలో బోనస్ డబ్బులు రానివారికి, ఈ ఖరీఫ్ సీజన్లో సన్న రకం పండిరచే వారికి బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్‌రావు, మాజీ సింగిల్ విండో వైచైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన రజక సంఘం



**మంథని ప్రభాతవార్త:**
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని రజక సేవా సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మంథని రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలను మంత్రి శ్రీధర్ బాబు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు పోతరాజు సమ్మయ్య, ఐటి పాముల సదానందం, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర నూతన డిజిపి శివధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన శివధర్ రెడ్డికి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా బకాయి పడిందంటూ మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని గద్దనెక్కకముందు ఇచ్చిన హామీలను అమలుపరచని పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అలాంటి పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన విషయాన్ని ప్రజలకు కార్డుల రూపం లో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నేరెళ్ల



గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, ఏరవేణి రమేష్, కచ్చు లక్ష్మి ్ర కొమురయ్య, ఆకుల నగేష్, నల్ల శ్యామ్ , హనుమంత రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోలీ గంగారెడ్డి, గోవిందుల జలపతి, మాజీ ఉపసర్పంచ్ లు మారం రాజశేఖర్, ఎడమల మల్లారెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు ఒరగంటి అశోక్ రావు, మాజీ ఎయిమ్సి చైర్మన్ కాన్పెల్లి హనుమాన్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగరెడ్డి, మండల కన్వీనర్ బోయపోతు గంగాధర్, నాయకులు కనుకుట్ల లింగరెడ్డి, ఆవారి చందు, సామల వీరస్వామి, జనుప వెంకటేష్, కోమల జలంధర్, కన్ను, జైశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు

### వైద్య ఖర్చుల కోసం రూ.1.32 లక్షలు సాయం.

*ధర్మపురి, ప్రభాతవార్త.*

అనారోగ్య సమస్యతో కుమారుడు మరణించగా, అదే వ్యాధితో కూతురు బాధపడుతుండగా, వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచి, వైద్య ఖర్చుల కోసం రూ.1.32 లక్షలు సహాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం, నక్కల పేట గ్రామానికి చెందిన నిరుపేద దంపతులైన నల్ల శేఖర్, వసంతలకు ఓ కుమారుడు, ఓ కూతురు ఉండగా సెకిల్ సెల్ వ్యాధితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం తమ కుమారుడైన సన్నీ మృతి చెందాడు. అదే వ్యాధితో తమ కుమార్తె ఇందూ బాధపడుతుంది. తల్లిదండ్రులు ఇద్దరు కూలి పని చేస్తే గానీ కుటుంబ పోషణ గడవని స్థితిలో కూతురు వైద్య ఖర్చులు భారంగా మారాయి. బాధిత కుటుంబ దీనస్థితి పట్ల గ్రామానికి చెందిన వారియర్స్ యూత్ సభ్యులు కొద్దిరోజుల క్రితం తమ వంతు రూ.5 వేలు సహాయం అందించడమే కాకుండా బాలిక వైద్యానికి సహాయం అందించాలని సోషల్ మీడియా లో షేర్ చేశారు. అందుకు స్పందించిన



యువకులు, ఇతర రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో ఉంటున్న గ్రామస్తులు రూ. 1.32 లక్షలు విరాళాలు పంపారు. వాటిని వారియర్స్ గ్రూపు సభ్యులు శేఖర్ కుటుంబానికి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదరు వారియర్స్ గ్రూపు సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ

*ఎండపల్లి ప్రభాతవార్త,*



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలం లోని కొండాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

*ఎండపల్లి ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నేడు పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ బూర మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, పశువుల దవాఖాన ప్రదేశం వద్ద గ్రామంలోని మిద్దెల వద్ద, పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన ధర్మపురి ఉన్నత పాఠశాల విద్యార్థి

*ధర్మపురి, ప్రభాతవార్త*



.పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన యెస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో పాల్గొన్న ధర్మపురి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి అఖిల్, కబడ్డీ పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ధర్మపురి బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అఖిల్, అండర్ 14 కబడ్డీ పోటీల్లో రాణించి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు మంగళవారం హైదరాబాద్ కు వెళ్లాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అఖిల్ ను అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే బంద్ విజయవంతం చేయాలి

*ఎండపల్లి ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ౖ తరగతుల రిజర్వేషన్ల సాధన కు ఆర్. కృష్ణయ్య ఆధ్వ ర్యంలోని బీసీ ఐకాస ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజ యవంతం చేయాలని ఎం డపల్లి మండల సంఘం అధ ్యక్షుడు సిపెల్లి శంకరాచారి విజ్ఞప్తి చేశారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఆర్ పై అవగాహన సదస్సు



*ఎండపల్లి, ప్రభాతవార్త*

,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో వైద్యులు పి,లవ కుమార్ అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమక్షంలో 9 ,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు, అత్యవసర పరిస్థితులలో ఎవరైనా అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోతే గుండె ఆగినట్లు అనిపిస్తే వెంటనే సి పి ఆర్ చేస్తే ఆ వ్యక్తి బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డమ్మీ డాల్ తో సిపిఆర్ చేసి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ , హెల్త్ సూపర్వైజర్ మనోరమ సి హెచ్ ఓ డాక్టర్ ఎ మోనిక ,ఏఎన్ఎంలు ,పి లావణ్య సిహెచ్ విజయలక్ష్మి ్ర, ఆశాలు ,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## బాలికలు అన్ని రంగాల లో ముందుండాలి

### :ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి

*రామన్నపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

అన్ని రంగాలలో ముందుండాలని, వారికి సంరక్షణ ఎంతో అవసరమని ప్యానెల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల ,కళాశాల లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశానుసారంతో, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కు 460 విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, విద్యాధికారులు కలిసి రోడ్ల పక్కన పాఠశాలలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేయాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులకు సూచించారు. అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు.కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల కేసులను వివరించారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీడబ్ల్యుఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య మహిళ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో,ఎక్స రే,మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఐదు పోలీస్ స్టేషన్‌లలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో కొద్ది రోజులుగా బిఆర్ఎస్, బిజెపి అధినాయకుల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు ప్రెస్‌మీట్‌లలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఆవులు ఆవులు పొట్లాడి లేగల వరకు సమస్య రావడంతో రెండు రోజుల క్రితం భారతీయ జనతా పార్టీకి చెందిన నేతలు జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డిపై బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లలో బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట సింగిల్‌విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, పలువురు బిఆర్ఎస్ నాయకులు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లలో సిఐ రామకృష్ణగౌడ్‌కు ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదులో ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు మాట్లాడిన పలువురు బిజెపి నాయకుల పేర్లను ఫిర్యాదులో పొందుపర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డిని, ఆయన ప్రజలకు దగ్గర అవడం ఓర్వలేని కొందరు బిజెపి నాయకులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో సిఐ రామకృష్ణగౌడ్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల్లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి వస్తున్న ఆధారణను చూసి, ఓర్వలేకనే బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారని, మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా అన్ని మండలాల పరిధిలో బిజెపి నేతలు ఎమ్మెల్యేపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయా పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిలుముల రామస్వామి, యండి జానీ, మొలుగూరి వసంత్, జవ్వాజీ కుమార్, పొనగంటి శ్రీధర్, మంద రాజేష్, సందీప్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు

## ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం:

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు" పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో



ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23 వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 ౹౹ 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని,జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

**ఇసుక మెట్రిక్ టన్ను 1200 కే అందజేయాలి**

**రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్ కు రేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా కేంద్రం సాండ్ బజార్ లో వినియోగదారులకు ఇసుక తక్కువ రేటుకు అందజేయడంతో పాటు అక్రమ ఇసుకను అరికట్టాలని రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం లేఖ రాశారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపాన ఇసుక వనరులు నదులు, వాగులు అందుబాటులో లేకపోవుటతో, దూర ప్రాంతం నుండి ఇసుక రవాణా తరలింపు సమస్యలతో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా జగిత్యాల జిల్లా కేంద్రంలో సాండ్ బజార్ ఇసుక విక్రయ కేంద్రం ఏర్పాటు జిల్లా కలెక్టర్ ,టి జి మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికార యంత్రాంగ సహకారానికితోడు తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎరవర్తి అనిల్ కుమార్ ప్రత్యేకమైన చొరవతో,2025 సెప్టెంబర్ 8 న జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించినప్పటికీ,ఇసుక అమ్మకాల ధరలు సాధారణ వినియోగదారులకు, ఫర్ మెట్రిక్ టన్ 1400, ఇందిరమ్మ హౌసింగ్ ఎం. టి 1200 గా అమలు చేస్తుండటముతో, ఒక ట్రాక్టర్ లో 4 మెట్రిక్ టన్స్ మూమెంట్ చేయగలిగినచో కేవలం ఇసక ధర 1400౹౹4.5600 కి తోడు జీఎస్టీ సర్వీస్ ఛార్జెస్ తో పాటు ప్రతి ట్రాక్టర్ ఇసుకకు 6000 నుండి 6500 కాస్ట్ అవుతుండటము వినియోగదారులు ఆర్థికంగా భారంగా భావిస్తూ,అక్రమ రవాణాతో అందుబాటులోకి వచ్చే ఇసుక సాండ్ బజార్ ఇసుక కన్న తక్కువలో లభించడంతో ,సాండ్ బజార్ ఆరంభం నుండి నెల రోజులు గడుస్తున్నప్పటికి ఈ నెల రోజులలో దాదాపు కేవలం 500 మెట్రిక్ మాత్రమే విక్రయింపబడుటతో ఈ నెల రోజులలో కేవలం 8 లక్షల రెవెన్యూ మాత్రమే జనరేట్ కావటంతో,బజార్ సాండ్ బజార్ నిర్వహణ, వినియోగదారులకు, అశించిన మేరకు సౌకర్యం అందింపచేయలేకపోతున్నామని భావించే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సాండ్ బజార్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకమైన చొరవ తీసుకొని, ఎండోమెంట్ స్థలం, సంవత్సరానికి 3లక్షల లీస్ అమోంట్ తో స్థల సేకరణతోపాటు,15లక్షల విలువతో వైఇంగ్ మెషిన్ దాదాపు రూ.20లక్షల విలువతో ఇతర మోలిక సదుపాయాలు కల్పించినప్పటికీ ,ఆశించిన ఫలితాలు వినియోగదారులు పొందలేకపోతున్నారని ఈ పరిస్థితులలో సాండ్ బజార్ నిర్వహణ సమస్యాత్మకంగా మారుతుండటముతో, కొనసాగింపునకు మొదటి అంశంగా, ఇసుక, సేల్ ప్రైస్ వినియోగదారునికి అందుబాటులోకి వచ్చేవిధంగా ప్రస్తుతము అమలు చేస్తున్న, సాధారణ వినియోగదారులకు అందిస్తున్న ఒక మెట్రిక్ టన్ 1400 నుండి రూ.1200 లకు తగ్గింపు చేసేవిధంగా, ఇందిరమ్మ వినియోగదారులకు,1200 నుండి



1000కి అందింపచేసేవిధంగా, ఇట్టి ఇసుక సేల్ ప్రైస్ తగ్గింపుతోపాటు జగిత్యాల పట్టణానికి టిప్పర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్న వారిని అరికట్టి సాండ్ బజార్ లో ఇసుక సేల్ ప్రైస్ తగ్గింపునకు తగు చర్యలు తీసుకొనగలరని మనవి. ఈ రాబోయే 6 మాసాలు, నిర్మాణానికి అనువైన సమయం కావున, తక్షణమే తగు చర్యలు తీసుకొనగలరని మాజీమంత్రి